తెలంగాణ
TELANGANA MUCHATLU
TELTEL/2023/88710
ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
వరంగల్ | ఆదివారం-01- జూన్ - 2025 | సంపుటి : 3 | సంచిక : 6 | పేజీలు - 8 | వెల : రూ 5 | www.telanganamuchatlu.in



# మిస్‌వరల్డ్ 2025గా థాయ్‌లాండ్ సుందరి ఓపల్ సుచాత



ఉత్కంఠగా సాగిన 72వ మిస్ వరల్డ్ పోటీల్లో థాయిలాండ్ సుందరి ఓపల్ సుచాత చువాంగ్‌శ్రీ ప్రపంచ సుందరి కిరీటాన్ని సొంతం చేసుకున్నారు. మిస్ వరల్డ్ 2024 క్రిస్టినా పిజ్కోవా 72వ ప్రపంచ సుందరికి కిరీటాన్ని సుచాతా చువాంగ్‌కు ధరించారు. 1వ రన్నర్ అప్‌గా ఇథియోపియా, 2వ రన్నర్ అప్‌గా మిస్ పోలెండ్, 3వ రన్నర్ అప్‌గా మిస్ మార్టినిక్ నిలిచారు. మిస్ వరల్‌డ్‌గా ఎంపికైన సుచాతకు.. రూ.8.5 కోట్ల ప్రైజ్ మనీ అందనుంది. సుచాత.. థాయ్‌లాండ్‌లోని ఫుకెట్ లో జన్మించారు. మొత్తం 108 దేశాలకు చెందిన కంటెస్టెంట్‌లు ఈ పోటీల్లో పాల్గొన్నారు. సుచాతకు ప్రపంచ సుందరి కిరీటం దక్కడంతో థాయిలాండ్‌లో సంబరాలు అంబరాన్నంటాయి.

'ఓపల్ ఫర్ హెర్' ప్రాజెక్టును ప్రమోట్ చేసేందుకు సుచాత మిస్ వరల్డ్ పోటీల్లో పాల్గొన్నారు. దీని ద్వారా ప్రపంచ వ్యాప్తంగా బ్రెస్ట్ క్యాన్సర్‌పై అవగాహన కల్పించడమే తన లక్ష్యమని ఇటీవల 'ఈటీవీ'కి ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో ఆమె పేర్కొన్నారు. 16 ఏళ్ల వయస్సులోనే క్యాన్సర్ ముప్పు నుంచి బయటపడిన ఆమె.. థాయ్‌లాండ్‌లో రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన కల్పిస్తున్నారు. క్యాన్సర్ బాధితులకు అండగా ఉండేందుకు నిధుల సేకరించడంతోపాటు, కొన్ని సంస్థలతో కలిసి పని చేస్తున్నారు. ప్రభావితం చూపే లక్ష్యంతో యువత ముందడుగు వేయాలని ఆమె పిలుపునిచ్చారు.

గత 20 రోజులుగా ప్రపంచాన్ని అలరించిన అంతర్జాతీయ స్థాయి అందాల పోటీలు ఆద్యంతం రసవత్తరంగా సాగాయి. హైదరాబాద్ హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో 72వ మిస్‌వరల్డ్ తుది పోటీలతో సందడి నెలకొంది. ఆఖరి అంచె పోటీల్లో సత్తా చాటి క్వార్టర్ ఫైనల్స్‌కు 40 మంది ఎంపికవ్వగా.. ఒక్కో ఖండం నుంచి ఇద్దరు ముందంజ వేశారు. ఇలా ఫైనల్ రౌండ్‌కు నలుగురు ఎంపికవ్వగా.. అందులో థాయ్‌లాండ్ సుందరి సుచాతను మిస్ వరల్డ్ కిరీటం వరించింది.

# కేసీఆర్‌కు బీఆర్ఎస్ ఒక కన్ను.... తెలంగాణ జాగృతి మరొక కన్ను

- కేసీఆర్ కు నోటీసులకు నిరసనగా జూన్ 4న మహా ధర్నా
- తెలంగాణ జాతిపిత కేసీఆర్ కు నోటీసులు ఇవ్వడమంటే... యావత్తు తెలంగాణకు నోటీసులు ఇచ్చినట్లే
- కేసీఆర్ పై ఈగ వాలితే ఊరుకోబోము
- తెలంగాణ సోయితో రేవంత్ రెడ్డి పరిపాలించడం లేదు
- బీసీ బిల్లు ఆమోదించకపోతే బీజేపీకి సెగతగిలేలా పోరాటం
- రైల్ రోకో వంటి కార్యక్రమానికి పిలుపునిస్తాం
- జాగృతిలో కొత్తగా ఎస్సీ, ఎస్టీ, ముస్లీం, క్రిస్టియన్, సిక్కు విభాగాల ఏర్పాటు
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కీలక వ్యాఖ్యలు
- తెలంగాణ జాగృతి నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్సీ కవిత



హైదరాబాద్ (తెలంగాణ ముచ్చట్లు)

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ కు బీఆర్ఎస్ పార్టీ ఒక కన్ను అయితే తెలంగాణ జాగృతి మరొక కన్ను అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. కేసీఆర్ పై ఈగ వాలినా ఊరుకోబోమని హెచ్చరించారు. కేసీఆర్ కు కాళేశ్వరం కమిషన్ నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ జూన్ 4న ఇందిరా పార్కు వద్ద మహాధర్నా చేపడుతున్నట్లు ప్రకటించారు.

శనివారం నాడు బంజారాహిల్స్ లోని తన నివాసం సమీపంలో తెలంగాణ జాగృతి నూతన కార్యాలయాన్ని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రారంభించారు. కుటుంబ సమేతంగా పూజలు నిర్వహించిన తర్వాత అంబేద్కర్, మహాత్మా జ్యోతిబా పూలే, సావిత్రీ బాయి పూలే, ప్రొఫెసర్ జయ శంకర్ సార్ విగ్రహాలకు పూష్పాంజలి ఘటించారు. అనంతరం నూతన కార్యాలయంలో తొలి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... గోదావరి జలాల్లో

మిగతా 2లో..

# గోశాలల ఏర్పాటు కోసం కమిటీ



## పూర్తిస్థాయి ప్రణాళిక రూపొందించాలి సీఎం రేవంత్ రెడ్డి ఆదేశం

- వెటర్నరీ, అగ్రికల్చర్ యూనివర్సిటీల భూముల్లో గోశాలలు
- గోశాలల కోసం కనీసం 50 ఎకరాల స్థలావసరం
- పశువుల స్వేచ్ఛా సంచారానికి అనువైన ఏర్పాట్లు
- ధార్మిక సంస్థల భాగస్వామ్యం పరిశీలన
- బడ్జెట్ అంచనాలతో ప్రణాళికలు రూపొందించాలన్న సీఎం
- ఎంకేపల్లి గోశాల డిజైన్‌లపై సీఎం సూచనలు
- తుది మోడల్ ఖరారుకు నాలుగు రోజుల గడువు

హైదరాబాద్ (తెలంగాణ ముచ్చట్లు)

రాష్ట్రంలో అత్యాధునిక సౌకర్యాలతో గోశాలల కోసం సంబంధించి కమిటీని ఏర్పాటు చేయాలనీ, నిర్ణీత గడువులోగా ఆ కమిటీ పూర్తిస్థాయి ప్రణాళికతో రావాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ లో రాష్ట్రంలో గోశాలల అభివృద్ధి, నిర్వహణ, సంరక్షణ పై అధికారులతో ముఖ్యమంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ గోసంరక్షణ, నిర్వహణ సులువుగా ఉండేందుకు వీలుగా గోశాలల ఏర్పాటు ఉండాలని సూచించారు. మొదటి దశలో రాష్ట్రంలోని వెటర్నరీ యూనివర్సిటీ, కళాశాలలు, అగ్రికల్చర్ యూనివర్సిటీ, కళాశాలలు, దేవాలయాలకు సంబంధించిన భూముల్లో గోశాలలు ఏర్పాటు చేయాలని కోరారు. అందుబాటులో ఉన్న స్థలాలను గుర్తించాలనీ, కనీసం 50 ఎకరాల విస్తీర్ణానికి తగ్గకుండా గోశాలలు ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇరుకు స్థలాల్లో బంధించినట్లుగా కాకుండా మేత మేసేందుకు, స్వేచ్ఛగా తిరిగేందుకు వీలుగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సీఎం సూచించారు. నిర్వహణ, సంరక్షణలో ధార్మిక సంస్థలను భాగస్వాములను చేసే అంశాన్ని పరిశీలించాలన్నారు. గోశాలల నిర్మాణం, నిర్వహణ, సంరక్షణకు సంబంధించి పూర్తిస్థాయి బడ్జెట్ అంచనాలతో ప్రణాళికలు రూపొందించాలన్నారు.

మిగతా 2లో..

కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం
KVPS

## గురుకులాల సెక్రెటరీ అలుగు వర్షిణిని వెంటనే సస్పెండ్ చేయాలి

కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి స్కైలాబ్ బాబు డిమాండ్

హైదరాబాద్ (తెలంగాణ ముచ్చట్లు)

దళిత విద్యార్థిని విద్యార్థులు బాత్రూములు కడగాలి తరగతి గదులు హాస్టల్ రూములు శుభ్రం చేసుకోవాలి అని దళిత విద్యార్థులను కించపరుస్తూ మాట్లాడిన గురుకులాల సెక్రటరీ అలుగు వర్షిని ని తక్షణమే సస్పెండ్ చేయాలని కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్ బాబు డిమాండ్ చేశారు.

మిగతా 3లో..

# ఇండియా ఫస్ట్, తెలంగాణ ఫస్ట్ అన్నదే మా విధానం

- భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీ రామారావు
- మనదేశం, మన రాష్ట్రం ఇవే మనకు గర్వకారణం
- అధికారంలో ఉన్నా లేకున్నా తెలంగాణ అభివృద్ధి చెందాలన్నదే తమ అభిమతం
- పెట్టుబడుల కోసం ప్రయత్నిస్తాను
- ఇంగ్లాండ్ వార్విక్ యూనివర్సిటీ లోని పిడిఎస్ఎల్ నాలెడ్జ్ సెంటర్ ని ప్రారంభించిన కేటీఆర్




2లో..



# అద్భుతమైన 'ఆపరేషన్' నిర్వహించారు

- రాఫెల్ యుద్ధవిమానం పై కేంద్రం సమాధానం లేదని ఆరోపణ
- సిడిఎస్ అనిల్ చౌహాన్ ప్రకటనపై వివరణ అవసరం
- రాహుల్ గాంధీ అడిగిన ప్రశ్నలపై తిరిగి చర్చ

2లో..

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్: హొల్లిపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



# అద్భుతమైన 'ఆపరేషన్' నిర్వహించారు

హైదరాబాద్ (తెలంగాణ ముచ్చట్లు)

పాకిస్తాన్‌తో జరిగిన యుద్ధంలో రాఫెల్ యుద్ధ విమానాలు ఏమైనా కూలిపోయాయా? అని తాము అడిగిన ప్రశ్నకు విదేశాంగ శాఖ మంత్రి సరైన సమాధానం చెప్పలేదని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. ఆపరేషన్ సిందూర్ రాపెల్ యుద్ధ విమానం కూలిపోయిందని సిడిఎస్ అనిల్ చౌహన్ మాత్రం స్పష్టం చేశారని, దీనిపై కేంద్ర ప్రభుత్వం వివరణ ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు ఉత్తమ్‌కుమార్ రెడ్డి. ఇకనైనా భారత్ ప్రభుత్వం దీన్ని నిరాకరించడం మానుకోవాలన నారు.

'ఇదే విషయాన్ని రాహుల్ గాంధీ మొదటి నుంచి అడుగుతున్నారని ఈ సందర్భంగా ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ఇక కాల్పుల విరమణ అంశానికి సంబంధించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎలా ట్వీట్ చేస్తారని ప్రశ్నించారు. ఆపరేషన్ సిందూర్‌తో భారత ఎయిర్‌ఫోర్స్ విజయం పట్ల మేము గర్విస్తున్నామని, ఇదొక అద్భుతమైన ఆపరేషన్ అని ఉత్తమ్ కొనియాడారు. ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేయడం భారత్ ఎయిర్‌ఫోర్స్ సాధించిన విజయమన్నారు. ఫైటర్ విమానాలు, ఆయుధాల సప్లయ్ ఆలస్యం అవుతున్నాయని ఎయిర్ చీఫ్ మార్షల్ చెప్పడం ఆందోళన కల్గిస్తోందన్నారు. చైనా, పాకిస్తాన్‌లతో ముప్పు నేపథ్యంలో భారత భద్రతను పటిష్టం చేయాల్సిన అవసరం ఉందన్నారు. తేలికపాటి యుద్ధ విమానాల సప్లై అంశం కూడా ఆలస్యం అవుతుందని, అత్యవసరంగా ఈ సమస్యను పరిష్కరించాలని కేంద్రానికి సూచించారు. ఆపరేషన్, ఆర్ అండ్ డి (రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్) విభాగాలలోకి బెస్ట్ బ్రెయిన్స్ రావడం లేదని ఉత్తమ్ పేర్కొన్నారు.

# గోశాలల ఏర్పాటు కోసం కమిటీ

(మొదటి పేజీ తరువాయి)




రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం ఎంకేపల్లిలో ఏర్పాటు చేయనున్న గోశాలకు సంబంధించి పలు డిజైన్లను ముఖ్యమంత్రి పరిశీలించారు. షెడ్ల నిర్మాణం, ఇతర డిజైన్లలో పలు మార్పులను సూచించారు. మరో నాలుగైదు రోజుల్లోగా తుది మోడల్ ను ప్రభుత్వం ఖరారు చేయనున్నది. ఈ సమీక్షా సమావేశంలో సీఎంఓ అధికారులు శేషాద్రి, శ్రీనివాసరాజు, మాణిక్ రాజ్, అజిత్ రెడ్డి, స్పెషల్ చీఫ్ సెక్రటరీ సవ్యసాచి ఘోష్, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, పశుపోషణ విభాగం డైరెక్టర్ బి.గోపి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## అదంతా ఫ్యామిలీ డ్రామా: బండి సంజయ్

హైదరాబాద్ (తెలంగాణ ముచ్చట్లు)



భారాస ఎమ్మెల్సీ కవిత వ్యవహారం అంతా ఫ్యామిలీ డ్రామా అని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. తెలంగాణలో కల్వకుంట్ల ఆర్ట్స్ క్రియేషన్ జరుగుతోందని ఎద్దేవా చేశారు. "భారాసలో చార్‌పత్తా ఆట నడుస్తోంది. కల్వకుంట్ల సినిమాకు ప్రొడక్షన్ చేస్తున్నది కాంగ్రెస్. భాజపాభారాస ఎప్పుడూ కలవవు. కవిత అరెస్టు జరగకుండా ఉండేందుకు మా పార్టీతో కలిసేందుకు ప్రయత్నించారు. అవినీతి భారాసతో భాజపా కలవదు. కాంగ్రెస్‌భారాస మాత్రమే కలిసి పనిచేశాయి. వేములవాడ రాజన్న గోశాలలో కోడెలు చనిపోవడం బాధాకరం. ఈ ఘటనపై ఈవోతో మాట్లాడతాను. కోడెల సంఖ్యకు అనుగుణంగా గోశాలను విస్తరించాలి. రాజన్న ఆలయం నిధులను మాజీ సీఎం వేరే చోట ఖర్చు చేశారు. మన సైన్యం ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసేలా సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలు ఉన్నాయి. పాక్‌పై యుద్ధం ఇంకా కొనసాగుతుందని ప్రధాని మోదీ చెప్పారు. ఉగ్రవాదాన్ని తుదముట్టించే వరకు యుద్ధం కొనసాగుతుంది " అని బండి సంజయ్ అన్నారు.

# ఇండియా ఫస్ట్, తెలంగాణ ఫస్ట్ అన్నదే మా విధానం



హైదరాబాద్ (తెలంగాణ ముచ్చట్లు)

దిగ్గజ కార్పోరేట్ సంస్థలకు తెలంగాణ బిడ్డలు సేవలు అందించడం మనందరికీ గర్వకారణం అన్నారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే. తారక రామారావు. అధికారంలో ఉన్నా లేకున్నా.. తెలంగాణ అభివృద్ధి చెందాలన్నదే తమ అభిమతం అన్న కేటీఆర్, ఇండియా ఫస్ట్, తెలంగాణ ఫస్ట్ అన్నదే తన విధానం అన్నారు. పెట్టుబడులు వచ్చి తెలంగాణ యువతకు భారీగా ఉపాధి అవకాశాలు దొరకాలన్నారు. అందుకోసం తమ సర్వశక్తులు ఉపయోగిస్తామన్నారు. ఇంగ్లాండ్ వార్విక్ యూనివర్సిటీ లో ఏర్పాటుచేసిన పిడిఎస్ఎల్ నాలెడ్జ్ సెంటర్ ను కేటీఆర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడిన కేటీఆర్..తెలంగాణ విజయాల గురించి మాట్లాడటానికి ఎల్లప్పుడూ తనకు గర్వంగా ఉంటుందన్నారు. ఈ అద్భుతమైన అవకాశాన్ని ఇచ్చినందుకు పీడీఎస్ఎల్ కి ధన్యవాదాలు తెలిపారు. ఆటోమొబైల్ రంగంలో పిడిఎస్ఎల్ మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. పీడీఎస్ఎల్ తమ కార్యకలాపాలను తెలంగాణలో విస్తరించాలని కోరిన కేటీఆర్, ఇంగ్లాండ్ లో యూనివర్సిటీ, ఇండస్ట్రీల మధ్య ఉన్న పరస్పర సహకారం తనను ఆశ్చర్యపరిచిందన్నారు.

మెక్‌లారెన్, ఆస్టన్ మార్టిన్, జాగ్వార్, ల్యాండ్ రోవర్ వంటి దిగ్గజ ఆటోమోటివ్ కంపెనీలకు రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ సేవలను అందించే పీడీఎస్ఎల్ సంస్థ, వార్విక్ యూనివర్సిటీ లో తన నాలెడ్జ్ సెంటర్ ప్రారంభించుకోవడం తెలంగాణ టాలెంట్ కు నిదర్శనం అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ వినూత్న విధానాలతోనే ఆటోమోటివ్ హబ్ గా పూణే, చెన్నైల సరసన హైదరాబాద్ నిలిచిందన్నారు. తమ ప్రభుత్వ కాలంలోనే ఐటీ, లైఫ్ సైన్సెస్ తో పాటు ఆటోమోటివ్ రంగంలోనూ తెలంగాణ సత్తా చాటిందన్నారు. ఆటోమోటివ్ రంగంలో కేవలం రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ కే పరిమితం కాకుండా తయారీ రంగంలో కూడా తెలంగాణను నెంబర్ వన్ గా నిలిపేందుకు తమ ప్రభుత్వం తీసుకువచ్చిన పాలసీలు ఉపయోగపడతాయన్నారు. భారతదేశంలో ఫార్ములా E రేసింగ్ ఛాంపియన్‌షిప్‌ను నిర్వహించిన మొదటి రాష్ట్రం తెలంగాణ అన్న కేటీఆర్, పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు రాష్ట్రంలో మొబిలిటీ వ్యాలీని ఏర్పాటుచేయడమే లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేసిందన్నారు. తమ ప్రభుత్వ నిరంతర కృషితో అంతర్జాతీయ కంపెనీలకు కొత్త చిరునామాగా తెలంగాణ మారిందన్నారు. గూగుల్, అమెజాన్, ఫేస్ బుక్ వంటి కార్పోరేట్ దిగ్గజాలు తమ అతిపెద్ద కార్యాలయాలను హైదరాబాద్ లో ప్రారంభించాయని గుర్తుచేశారు. తమ తొమ్మిదేండ్ల కాలంలో ఐటీ ఉద్యోగాలు, ఎగుమతులతో పాటు ఇతర రంగాల్లోనూ తెలంగాణ అద్భుతంగా పురోగతి సాధించిందన్నారు. ఐటీ, దాని అనుబంధ రంగాలతో పాటు ఆటోమొబైల్ వంటి ఇతర రంగాల్లోనూ మనదేశ యువత తమ ప్రతిభ, నిబద్ధతతో అద్భుతంగా రాణిస్తున్నారని కేటీఆర్ తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా వివిధ రంగాల్లో వస్తున్న మార్పులకు అనుగుణంగా యువత, విద్యార్థుల తో పాటు కంపెనీలు కూడా తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలన్నారు.

పిడిఎస్ఎల్ డైరెక్టర్ క్రాంతి పుప్పాల మాట్లాడుతూ..కేటీఆర్ ఆలోచనలు, పనితీరు కేవలం తెలంగాణకు మాత్రమే పరిమితం కాలేదన్నారు. ఆయన చేసిన పనులు, తీసుకొచ్చిన విధానాలు ముఖ్యంగా ఇన్నోవేషన్ రంగానికి చేసిన కృషి తో ఐటీ ఒక్కటే కాదు అనేక రంగాల్లోనూ తెలంగాణ అగ్రగామిగా నిలబడిందన్నారు. అనేక దిగ్గజ కంపెనీలను హైదరాబాద్ కు రప్పించి తన పనితీరు ఆలోచనా ధృక్పథంతో గ్లోబల్ లీడర్ గా ఎదిగిన కేటీఆర్ చేతుల మీదుగా తమ నాలెడ్జ్ సెంటర్ ను ప్రారంభించుకోవడం తమ కంపెనీకి అత్యంత గౌరవం అన్నారు క్రాంతి పుప్పాల. నాలెడ్జ్ సెంటర్ ను ప్రారంభించిన అనంతరం అక్కడ జరిగే కార్యకలాపాలను కేటీఆర్ పరిశీలించారు. తమ సంస్థ గురించి పిడిఎస్ఎల్ ప్రతినిధులు ఆయనకు వివరించారు. ఆ తరువాత కంపెనీ సిబ్బంది, ఉద్యోగులతో కేటీఆర్ ఇంటరాక్ట్ అయ్యారు.







# కేసీఆర్‌కు బీఆర్ఎస్ ఒక కన్ను.... తెలంగాణ జాగృతి మరొక కన్ను

(మొదటి పేజీ తరువాయి)

200 టీఎంసీల హక్కు తెలంగాణకు ఉండాలని కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టును కట్టారని గుర్తు చేశారు. "ప్రతీ ఏడాది 20 లక్షల ఎకరాలకు కాళేశ్వరం ద్వారా నీళ్లు అందించినందుకు కేసీఆర్ కు నోటీసులు ఇచ్చారా ? కోటి ఎకరాల మాగాణంగా తెలంగాణను చేసిందుకు కేసీఆర్ కు నోటీసులు ఇచ్చారా ? రైతు బీమా, రైతు బంధు పథకాలను ప్రవేశ పెట్టినందుకు నోటీసులు ఇచ్చారా ? తెలంగాణ ప్రజలకు మేలు చేసినందుకు నోటీసులు ఇచ్చారా.. అది కాళేశ్వరం కమిషనా లేదా కాంగ్రెస్ కమిషనా ?" అని ప్రశ్నల వర్షం కురిపించారు. కేసీఆర్ కు నోటీసులు ఇవ్వడం పట్ల ఇవాళ ప్రతీ తెలంగాణ బిడ్డ బాధపడుతున్నారని చెప్పారు. తెలంగాణ జాతిపితకు కేసీఆర్ నోటీసులు ఇవ్వడమంటే ... యావత్తు తెలంగాణకే నోటీసులు ఇచ్చినట్లని స్పష్టం చేశారు. కేసీఆర్ తెలంగాణ సోయితో పరిపాలన చేశారని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి కనీసం జై తెలంగాణ అనకపోవడం మన ఖర్మ అని, కనీసం ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి జై తెలంగాణ అనాలని, అమరులకు నివాళులర్పించాలని డిమాండ్ చేశారు. జై తెలంగాణ అనని వారికి, అమరవీరులకు నివాళులు లర్పించని వారికి సీఎం కుర్చీలో కూర్చొనే అర్హత లేదని స్పష్టం చేశారు. తెలంగాణ గ్రహచారం బాగలేక తెలంగాణకు రేవంత్ రెడ్డి సీఎం అయ్యారని మండిపడ్డారు. కేసీఆర్ పిడికిలికెత్తి బయటికి వస్తేనే తెలంగాణ వచ్చిందని, తెలంగాణ వచ్చింది కాబట్టే ఇవాళ వాళ్లు అధికారంలో ఉన్నారన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని సూచన చేశారు. ఆ విషయాన్ని మరిచిపోయి కేసీఆర్ కు నోటీసులు ఇవ్వడం దారుణమని విరుచురుపడ్డారు.

యువతకు స్వయం ఉపాధి కోసం ప్రారంభిస్తున్న రాజీవ్ యువ వికాసం పథకం పేరు మార్చాలని డిమాండ్ చేశారు. తెలంగాణకు ఎటువంటి సంబంధం లేని రాజీవ్ గాంధీ పేరు పెట్టడం సరికాదని సూచించారు. అమరులు శ్రీకాంత చారి లేదా యాది రెడ్డి లేదా ప్రజాకవి కాళోజి లేదా మాజీ ప్రధాని పీవీ నరసింహా రావు పేరు పెట్టాలని సూచించారు.

తెలంగాణ నీళ్లను ఏపీ తరలించుకుపోతుంటే సీఎం రేవంత్ రెడ్డి మాట్లడని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు బనకచర్ల ప్రాజెక్టును నిర్మించి నీళ్లు తరలించాలనుకుంటున్నా సీఎం కనీసం స్పందించడం లేదని విమర్శించారు. ఎందుకు సీఎం అంత బలహీనంగా ఉన్నారని ప్రశ్నించారు. పక్క రాష్ట్రాల ప్రయోజనాల కోసం ఎందుకు పనిచేస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నిలదీశారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు నదుల అనుసంధానాన్ని తుపాకులగూడెం నుంచి చేపట్టాలని ప్రతిపాదించారని, కానీ ఆనాడు కేంద్ర ప్రభుత్వం ఒప్పుకోకుండా ఇచ్చంపల్లి నుంచి చేపడుతామని చెప్పిందని వివరించారు. కానీ ఇప్పుడు పోలవరం నుంచి 200 టీఎంసీల గోదావరి నీళ్లను తరలించే ప్రయత్నం జరుగుతోందని తెలిపారు. గోదావరి నీళ్లను తెలంగాణకు శాశ్వతంగా దూరంకానున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. జూన్ 2 నాడు సీఎం రేవంత్ రెడ్డి ఈ అంశంపై స్పష్టమైన ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. అపెక్స్ కౌన్సిల్ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని సీఎం కేంద్రాన్ని డిమాండ్ చేయాలని సూచించారు.

రాష్ట్ర శాసన సభ, శాసన మండలి పాస్ చేసిన బీసీ బిల్లులను ఆమోదించకుండా తాత్సారం చేస్తున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. తెలంగాణ జాగృతి బీసీ బిల్లు కోసం గత ఏడాదిన్నరగా పోరాటం చేస్తున్నదని గుర్తు చేశారు. ఇటీవల ప్రధాని మోదీని సీఎం రేవంత్ రెడ్డి కలిసిన సమయంలో ప్రాజెక్టుల గురించి మాట్లాడారు కానీ బీసీ బిల్లు మీద మాట్లాడలేదని ఎండగట్టారు. బీసీ బిల్లును డీప్ ఫ్రిడ్జ్ లో పెట్టే ప్రయత్నం చేస్తే బీజేపీకి సెగ తాకే విధంగా పోరాటం చేస్తామని హెచ్చరించారు. రైల్ రోకో వంటి కార్యక్రమాన్ని చేడుతామని ప్రకటించారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే వరకు జాగృతి పోరాటం చేస్తుందని, మహిళలకు రూ 2500, ఆడపిల్లలకు స్కూటీలు సాధించే వరకు పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.

మైనారిటీ హక్కుల కోసం కూడా జాగృతి పోరాటం చేస్తుందని ప్రకటన చేశారు. జాగృతిలో మైనారిటీ హక్కుల కోసం ముస్లీం, సిక్కు, క్రిస్టియన్ విభాగాలను ఏర్పాటు చేస్తామని, జాగృతి తరపున ఎస్సీ, ఎస్టీ విభాగాన్ని ఏర్పాటు చేసి ఆ వర్గాల కోసం ఉద్యమిస్తామని తెలిపారు. అయితే, తాము పోరాటాలు చేస్తుంటే కొంత మంది ఓర్వడం లేదని, వారికి ఒక విషయం స్పష్టం చేస్తున్నాను - "కేసీఆర్ కు ఒక కన్ను బీఆర్ఎస్ అయితే... మరో కన్ను జాగృతి" అని తేల్చిచెప్పారు.


తెలంగాణ కోసం బీజేపీ నాయకులు మాట్లాడకపోవడం దారుణమని మండిపడ్డారు. 8 మంది ఎంపీలను గెలిపించినా కేంద్రం నుంచి ఒక్క రూపాయిని తీసుకురాలేదని, ఆంధ్ర ప్రదేశ్ నీళ్లు తరలించుకుపోతుంటే అడ్డుకునే ప్రయత్నం చేయడం లేదని విమర్శించారు. గోదావరి జలాల్లో తెలంగాణ వాటాను కాపాడకపోతే తెలంగాణ జాగృతి పవర్ ను చూపిస్తామని అన్నారు.

కాగా, జాగృతి సంస్థను ప్రారంభించి దాదాపు 18 సంవత్సరాలు కావస్తుందని, తెలంగాణ ప్రజలకు సంబంధించి ఏ అంశంపై అయినా బలంగా గొంతెత్తిందని వివరించారు. తెలంగాణ జాగృతి కేసీఆర్, జయశంకర్ సార్ స్ఫూర్తితో జాగృతి సంస్థ పుట్టిందని, తెలంగాణ సాంస్కృతిక అంశాలపై పనిచేయాలని జయశంకర్ సార్ దిశానిర్దేశం చేశారని చెప్పారు. గతంలో అశోక్ నగర్ లో కార్యాలయం ఉండేది... ఇప్పుడు బంజారా హిల్స్ కు మార్చామని, సలహాలు, సూచనలు ఇచ్చి తెలంగాణ జాగృతిని ముందుకు తీసుకెళ్లిన వారికి ఉద్యమాభివందనాలు తెలియజేశారు.

# గురుకులాల సెక్రెటరీ అలుగు వర్షిణిని వెంటనే సస్పెండ్ చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గురుకులాల సెక్రెటరీ అలుగు వర్షిణిని వెంటనే మార్చాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని కేవీపీస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది గురుకులాల సెక్రటరీ అలుగు వర్షిణి దళితుల్ని అవమానపరిచిన తీరు చాలా అభ్యంతరకరమన్నారు.దళిత పిల్లలు వారు ఏమైనా రాజ సింహాసనం నుంచి వచ్చారా? వారేమైనా రాజులా అన్నట్టు వెటకారంగా మాట్లాడిన సెక్రటరీ అలుగు వర్షిణి వెంటనే సస్పెండ్ చేయాలని మండిపడ్డారు. అలుగు వర్షిని తమ ఆఫీసు బాత్రూం లను వారే కడుక్కుంటున్నారా?ఆఫీసు రూములను వారే ఊడ్చుకుంటున్నారా? సెలవివ్వాలన్నారు. ఒక ఐఏఎస్ అధికారి విద్యార్థిలోకాన్ని అవమానించడం శోచనీయమన్నారు. దేశంలో వేల సంవత్సరాల నుంచి అన్నిరకాల అవమానాలకు బాధలను భరిస్తున్న దళిత విద్యార్థులు భావి భారత పౌరులుగా ఎదిగే వారిని సైతం అవమానిస్తూనే ఉంటారా?అని ప్రశ్నించారు ఈ అవమానాలతో వారి చదువులు ఎలా సాగాలి తక్షణమే అలుగు వర్షిని తన వ్యాఖ్యలు ఉపసంహరించుకోవాలన్నారు గురుకులాల సెక్రటరీ బాధ్యతలు నుంచి ఆమెను తక్షణమే తప్పించాలి .ఈ విషయంపై తక్షణమే ముఖ్యమంత్రి జోక్యం చేసుకోవాలన్నారు. అలుగు వర్షిని మొత్తం దళిత సమాజానికి బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ దేశంలో భారత రాజ్యాంగాన్ని కాపాడుకుంటూ రాజ్యాంగం వల్ల ఈరోజు అట్టడుగు బడుగు బలహీన వర్గాలు చదువులు.. ఆటలు, ఉద్యోగాల్లో రాణిస్తుంటే అది చూసి ఓర్వలేక ఒక ఐఏఎస్ అధికారి అలుగు వర్షిణి ప్రవర్తన యావత్ దళితసమాజాన్ని అవమానపరిచే విధంగా ఉందన్నారు.గురు కులాలకు వచ్చే పిల్లలు ఏమైనా రాజభవనం నుండి వస్తున్నారా? ఏమైనా సింహాసనం నుండి వస్తున్నారా ? వారు వచ్చేది పూరి గుడిసెల నుంచే కాబట్టి వారు వచ్చి వారి పనులు వారు చేసుకొని చదువుకోవాలని అవమానించడం తగదన్నారు. ఇలాంటి అవమానకరమైన మాటలు మాట్లాడే సెక్రెటరీ మా గురుకులాలకు అవసరం లేదని వెంటనే ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి గురుకుల సెక్రెటరీ అలుగు వర్షిణి వెంటనే సస్పెండ్ చేయాలని అన్నారు. ఎందుకంటే రాబోయే రోజుల్లో ఇంకా ఆమె దళితుల పట్ల దళిత విద్యార్థి విద్యార్థినీ, విద్యార్థుల పట్ల ఎలాంటి పనులు చేపిస్తాదో కూడా ఆమె ఉద్దేశం అర్థం అవుతుందన్నారు. ఇప్పటికైనా మంత్రివర్గంలో ఉన్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, స్పీకర్ గడ్డం ప్రసాద్, ఆరోగ్య శాఖ మంత్రి దామోదరం రాజనర్సింహ, నేతలు వివేక్ వెంకటస్వామి లాంటి వారు చొరవ తీసుకుని ఆమెను సస్పెండ్ చేయించి గురుకులాలను కాపాడి దళిత విద్యార్థులకు అన్యాయం జరగకుండా చూడాలన్నారు.




ఎస్సీ గురుకులాల సెక్రటరీ అలుగు వర్షిని వింత ప్రవర్తన యావత్ దళిత విద్యార్థుల భవిష్యత్ కు నష్టం జరుగుతుందన్నారు. ఆమెని వెంటనే గురుకుల నుంచి తొలగించి దళిత బడుగు బలహీన వర్గలకు నాయ్యం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఎందుకంటే ఇలాంటి అధికారుల వల్ల విద్యార్థిని విద్యార్థులు చదవలేక, అటు అవమానాలు భరించలేక ఆత్మహత్యలు కూడా చేసుకోవాల్సిన పరిస్థితి వస్తుందన్నారు. ఇలాంటి అధికారులను వెంటనే ప్రభుత్వం సస్పెండ్ చేసి గురుకులాలకు న్యాయం చేయాలని,అలుగు వర్షిణికి డ్రైవర్, ఇంట్లో వంట వాళ్ళు ఎందుకు? ఆమె పనులు ఆమె చేసుకుంటే చాలా బాగుంటదన్నారు. తను ఒక ఆఫీసర్ గా ఉండి కూడా అన్ని అనుభవిస్తూ రాజభాగాలు అనుభవిస్తూ దళితుల పట్ల వివక్ష పూరితంగా మాట్లాడటం సబబు కాదన్నారు. ఇలాంటి అధికారి గురుకులాలకు సెక్రటరీగా ఉండరాదని, ఆమెను వెంటనే సస్పెండ్ చేసి ప్రభుత్వం తెలంగాణ గురుకులాలు కాపాడాలని లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా కూడా ఉద్యమాల్ని ఉధృతం చేయాల్సి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## రేషన్ బియ్యం రికార్డులను సక్రమంగా నిర్వహించాలి..

**–అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

రేషన్ బియ్యం రికార్డులను సక్రమంగా నిర్వహించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. శనివారం అదనపు కలెక్టర్, ఖమ్మం అర్బన్, ఖమ్మం రూరల్ మండలాల ఎం.ఎల్.ఎస్. పాయింట్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎం.ఎల్.ఎస్. పాయింట్ల నుంచి రేషన్ షాపులకు, విద్యా సంస్థలకు, అంగన్వాడి కేంద్రాలకు, గురుకులాలకు సకాలంలో బియ్యం సరఫరా పూర్తి చేయాలని, రేషన్ బియ్యం రికార్డులను సక్రమంగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో అదనపు కలెక్టర్ వెంట జిల్లా పౌర సరఫరాల సంస్థ మేనేజర్ శ్రీలత, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.







## గిరిజన సంక్షేమానికి పెద్దపీట వేస్తాం

- **ఆదివాసి కాంగ్రెస్ కార్యకర్తల సమ్మేళనంలో మంత్రి పొంగులేటి**

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

గిరిజన అభివృద్ధికి సంక్షేమానికి పెద్దపీట వేస్తామని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కిన్నెరసాని లోని ఎస్టి గురుకులంలో శనివారం నిర్వహించిన తెలంగాణ ఆదివాసి కాంగ్రెస్ బునియాది కార్యకర్త సమ్మేళనంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ... ఇందిరాగాంధీ హయాంలో సుమారు 25 లక్షల ఎకరాల అసైన్డ్ భూములను గిరిజనులకు పంపిణీ చేశారని, ఆ భూములను బీఆర్ఎస్ ప్రభుత్వంలో నాయకులు పక్కదోవ పట్టించారని అన్నారు. గిరిజనుల సంక్షేమం కోసం అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నూతన విధానాలతో స్కీంలను ప్రవేశపెడుతుందని తెలిపారు. ప్రభుత్వ భూములను కాపాడుకునేందుకు విలువైన భూములను కాపాడేందుకు ప్రజా ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని, కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధికి కట్టుబడి ఉందని అన్నారు. అంతకు ముందు కిన్నెరసాని గిరిజన బాలుర గురుకుల పాఠశాల ఆవరణలో మంత్రి పొంగులేటి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి శ్రమదానం చేశారు. ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి స్వయంగా పిచ్చి మొక్కలను తొలగించి, చెత్తను ఎత్తివేసి శుభ్రం చేశారు. ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ ఈ ప్రాంగణంలో మొక్క నాటారు.

## పారదర్శకంగా భూ సమస్యల పరిష్కారానికి చర్యలు....

- **అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి**
- **జూన్ 3 నుంచి జూన్ 20 వరకు మండలాల్లో రెవెన్యూ సదస్సుల నిర్వహణ**

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**






భూ భారతి చట్టం క్రింద ప్రజల నుంచి వచ్చే భూసమస్యల దరఖాస్తులను పారదర్శకంగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. శనివారం అదనపు కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ సదస్సుల నిర్వహణ పై తహశీల్దార్లు, నాయబ్ తహశీల్దార్లతో సమీక్షించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ నేలకొండపల్లి, బోనకల్ మండలాలను పైలట్ ప్రాజెక్టు క్రింద ఎంపిక చేసుకొని గ్రామాలలో భూ సమస్యలపై దరఖాస్తులను స్వీకరించామని, భూ భారతి చట్టం ప్రకారం వాటి పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. జూన్ 3 నుంచి జూన్ 20 వరకు జిల్లాలోని మిగిలిన మండలాల వారిగా కూడా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు. ప్రతి మండలానికి తహసిల్దార్ అధ్యక్షతన ఒక బృందం, నాయబ్ తహసిల్దార్ అధ్యక్షతన మరో బృందం ఏర్పాటు చేసి రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని అన్నారు. ప్రతి మండలానికి రెండు బృందాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రతిరోజు రెవెన్యూ సదస్సుల నిర్వహణ సంబంధించి రిపోర్ట్ సమర్పించాలని అన్నారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి భూ సమస్య దరఖాస్తుకు సంబంధించి రసీదు అందించాలని అన్నారు. ప్రతి గ్రామంలో పూర్తి స్థాయిలో రెవెన్యూ సదస్సులు నిర్వహించాలని అవసరమైన మేర హెల్ప్ డెస్క్, దరఖాస్తులు స్వీకరించేందుకు కౌంటర్లు ఏర్పాటు చేయాలని అన్నారు.



## కరాటే లో ఉచిత శిక్షణ అభినందనీయం

- **సత్తుపల్లి సిఐ కిరణ్ కుమార్.**
- **కరాటే శిక్షకుడికి అభినందనలు వెల్లువ.**

**సత్తుపల్లి, తెలంగాణ ముచ్చట్లు:**

స్థానిక లైన్ బుడోకాన్ కరాటే హెల్త్ క్లబ్ ఆధ్వర్యంలో కరాటే నేషనల్ రేఫరీ పిచ్చయ్య ఆధ్వర్యంలో గత 20 సంవత్సరాలుగా కరాటే లో ఉచితంగా వేసవి శిక్షణ శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని సత్తుపల్లి సర్కిల్ పోలీస్ ఇన్స్పెక్టర్ కిరణ్ కుమార్ అన్నారు. గత నెల రోజులుగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ఉచిత వేసవి కరాటే శిక్షణ జరిగింది. శనివారం శిక్షణ ముగింపు సందర్భంగా పోటీలు నిర్వహించి విజేతలకు కరాటే బెల్టులు, ప్రశంసా పత్రాలు, బహుమతులు అందజేశారు. పోలీస్ సీఐ కిరణ్ కుమార్ ముఖ్య అతిథిగా మాట్లాడుతూ... అనేక రంగాలు వ్యాపారాత్మకంగా మారిన నేపథ్యంలో కరాటే నేషనల్ రిఫరీ పిచ్చయ్య వేసవిలో ఉచిత శిక్షణ ఇవ్వడంతో పాటు ప్రోత్సాహక బహుమతులు అందజేయడం ప్రశంసనీయమని పేర్కొన్నారు. విద్యార్థులు సెల్ఫోన్ కు బానిస కాకుండా ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని అన్నారు. విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ, సమయపాలన, క్రమశిక్షణ, అంకితభావం గల పిచ్చయ్య ఈ ప్రాంతంలో వందల మందికి కరాటే లో శిక్షణ ఇవ్వడం అభినందనీయమన్నారు. ఇక్కడ శిక్షణ పొందిన విద్యార్థులు దేశ విదేశాలలో ప్రతిభ కనబరిచి సత్తుపల్లి కీర్తి ప్రతిష్టలు పెంచారని పేర్కొన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, పట్టణ ప్రముఖులు పిచ్చియను ఘనంగా

## దిక్కార స్వరాలు, ప్రశ్నించే శక్తులు మాత్రమే సమాజాన్ని మార్చ గలవు.

- **సిపిఐ రాష్ట్రసమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి**






సిపిఐ నాగిలిగొండ శాఖ మహాసభ శనివారం ఉదయం జరిగింది. మహాసభ ప్రారంభ సూచికం గా పార్టీ పతాకాన్ని సీనియర్ కామ్రేడ్ తుంగ ఆనందం అవిస్కరించారు. మహాసభకు కొమ్ము ఫిలిప్, పంది పుల్లయ్య అధ్యక్షవర్గంగా వ్యహరించారు. సిపిఐ రాష్ట్రసమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ దిక్కార స్వరాలు, ప్రశ్నించే శక్తులు మాత్రమే సమాజాన్ని మార్చ గలవు. దేశంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ పథకాలన్నీ కమ్యూనిస్ట్ ల పోరాట ఫలితాలే, బిజెపి పాలనలో నియంతృత్వం పెరిగింది. ప్రజా పోరాటాలను అణిచివేస్తున్నారు. కార్పోరేట్ శక్తులకు దేశ సంపద దోచిపెడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకిచ్చిన అన్ని హామీలు అమలు పర్చాలి. ఈ కార్యక్రమం లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వేపూరి రవీంద్ర బాబు సిపిఐ మండల కార్యదర్శి పావులూరి మల్లికార్జున్, మండల రైతు సంఘము కార్యదర్శి పదిమెల వెంకట నరసయ్య, మాజీ ఎంపీటీసీ అరికోట్ల భారతమ్మ, గ్రామ సిపిఐ కార్యదర్శి కోపెల విజయ్, సహాయకార్యదర్శులు ఎస్ కే వజీర్, చాట్ల రమేష్, ధమ్మాలపాటి శ్రీనివాస్, వేపూరి నరసయ్య చాట్ల బాబు, అద్దంకి ఎలియా, పంది శేఖర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం 19మందితో గ్రామ కమిటీ ని ఎన్నుకున్నారు. నాగిలిగొండ శాఖ నూతన కార్యదర్శిగా చాట్లరమేష్, సహాయ కార్యదర్శులుగా ధమ్మాలపాటి రవీందర్, పంది ప్రభాకర్ లనుఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చెరువులో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

**కాజిపేట్ తెలంగాణ ముచ్చట్లు**

కాజీపేట మండల పరిధిలోని వడ్డేపల్లి చెరువులో గుర్తుతెలియని మృతదేహం లభ్యమైనట్లు కాజీపేట పోలీసులు తెలిపారు. .సమాచారం అందిన వెంటనే సంఘటన స్థలానికి పోలీసులు చేరుకున్నారు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గుర్తుతెలియని వ్యక్తి(50)మృతి చెందినట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకున్న అనంతరం మృతదేహాన్ని యం జీ యం మార్చురీ లో బాద్రపరిచి



నట్లు తెలిపారు. మృతుడికి సంబందించిన వివరాలు తెలిసినవాళ్లు పోలీసులకు తెలియపరిచారని కోరారు

తెలంగాణ TELANGANA MUCHATLU ముచ్చట్లు
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక



మీడియ పాయింట్ నుండి బయలు దేరిన జర్నలిస్టు

# టీజేఎఫ్ సభకు తరలిన జర్నలిస్టులు

కాజీపేట తెలంగాణ ముచ్చట్లు

కాజిపేట్ మీడియా పాయింట్ ఆధ్వర్యంలో శనివారం హైదరాబాదులో జరిగే జర్నలిస్టులు తెలంగాణ జర్నలిస్టు ఫోరం (టీజేఎఫ్) రజోత్సవ సభకు భారీగా తరలి వెళ్లారు. హైదరాబాద్ జలవిహార్ ఆడిటోరియం లో జరిగే తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టుల సభకు కు తరలి వెళుతున్న వాహనాలకు స్థానిక మీడియా పాయింట్ అధ్యక్షుడు బత్తిని రాజేందర్ గౌడ్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరాటాలతోనే హక్కులు సాధించుకోవచ్చని అన్నారు. అర్హులైన జర్నలిస్టు లకు ఇండ్ల స్థలాలు సాధించు కోనేందుకు ఐక్య పోరాటాలు చేయవలసిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులు, జర్నలిస్టుల కుటుంబాలకు ఆరోగ్య పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని అన్ని కార్పొరేట్ దవఖానాలలో ఉచిత వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో మీడియా పాయింట్ కార్యదర్శి కట్కూరి రవి కుమార్, సీనియర్ జర్నలిస్టులు దండిగం రవి, కొలిపాక కుమార స్వామి, శ్యామ్, శ్రీహరి, నరేందర్, కిశోర్, రంజీత్, గిరి సాంబయ్య షాకీర్ శివకుమార్ పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.



# పాఠశాల ఆవరణలో శ్రమదానం

## చేసిన మంత్రి పొంగులేటి, ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి

◆ మొక్క నాటిన మీనాక్షి నటరాజన్

ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:

పాల్వంచ మండలంలోని కిన్నెరసాని వద్ద గల గిరిజన బాలుర గురుకుల పాఠశాల ఆవరణలో రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి శనివారం ఉదయం శ్రమదానం చేశారు. ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి స్వయంగా పిచ్చి మొక్కలను తొలగించి, చెత్తను ఎత్తివేసి శుభ్రం చేశారు. ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జ్ మీనాక్షి నటరాజన్ ఈ ప్రాంగణంలో మొక్క నాటారు. ఈ కార్యక్రమంలో మహబూబా బాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచందర్





# కిన్నెరసానిలో ప్రారంభమైన ఆదివాసీ శిక్షణ కార్యక్రమం

హాజరైన పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, పార్టీ రాష్ట్ర ఇన్ చార్జ్ మీనాక్షి నటరాజన్, మంత్రి పొంగులేటి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి

ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:

పాల్వంచ మండలంలోని కిన్నెరసాని వద్ద ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి ఆదివాసీ శిక్షణ కార్యక్రమం శనివారం ఉదయం 10 గంటలకు ప్రారంభమైంది. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జ్ మీనాక్షి నటరాజన్, రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి హాజరయ్యారు. పార్టీ ప్రతినిధులతో అంతర్గత సమావేశం మధ్యాహ్నం ఒంటి గంట వరకు కొనసాగనుంది. ఎంపీ పోరిక బలరాం నాయక్, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.





# జాతీయ మానవ హక్కుల కమిటీ సత్తుపల్లి మండల ప్రెసిడెంట్ గా ఐనంపూడి మధు నియామకం

సత్తుపల్లి, తెలంగాణ ముచ్చట్లు:

జాతీయ మానవ హక్కుల కమిటీ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ బద్దిపడగ శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా చైర్మన్ పత్తికొండ శ్రీనివాసులు సత్తుపల్లి మండల ప్రెసిడెంట్ గా ఐనంపూడి మధు ని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి ఇంత గొప్ప అవకాశాన్ని ఇచ్చిన రాష్ట్ర చైర్మన్ కి మరియు జిల్లా చైర్మన్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఇకనుంచి తన వంతు బాధ్యతగా సమాజంలో ఎక్కడ అన్యాయం జరిగినా ప్రశ్నిస్తానని ప్రభుత్వానికి పేద ప్రజలకు వారధిగా ఉంటూ ప్రజల సమస్యపై నిరంతర పోరాటం చేస్తూ వారికి ప్రజాక్షేత్రంలో న్యాయం జరిగేలా చూస్తానని తెలియజేశారు.

# కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న బిఆర్ఎస్ నాయకులు



◆ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి

వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:

గోపాల్పేట మండలం మున్ననూరు గ్రామానికి చెందిన పలువురు బిఆర్ఎస్ పార్టీ, డీఎస్పీ పార్టీ సీనియర్ నాయకులు, యువకులు శనివారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ధీరమల్లు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.వీరికి వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తన నివాస కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.పార్టీలో చేరిన వారిలో మున్ననూరు గ్రామ బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు డి. కృష్ణారావు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,అడ్డాకుల దేవయ్య,అడ్డాకుల అంజనయ్య,డి.ఎస్.పి పార్టీ గ్రామ నాయకులు హరీష్,హరిబాబు నరసింహ,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అగ్రరపు బాలకృష్టయ్య,అగ్రరపు శివ,కావలి యాదయ్య, డి శివ,తిరుపతయ్య, వంగూరు రవి, టి బీఆర్ఎస్ పార్టీసీనియర్ నాయకులు నవీన్ రెడ్డి, గోకారి శేషు, యంగని మధు తోపాటు పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో గోపాల్పేట ఉమ్మడి మండలం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ సత్యశీలరెడ్డి ఆర్ సత్యన్న,కే నరసింహ, కావలి రాములు,ఈ రాజేశ్వర్ రెడ్డి, కే చంద్రయ్య,ఎం బాలపీరు,బి శివ శంకర్ గౌడ్, కే శివ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సౌజన్య కు నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్

ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:



శనివారం ఎదులాపురం మున్సిపాలిటీ పరిధి లోని బారుగూడెం కి చెందిన బొడ్డు.భాస్కర్ సతీమణి బొడ్డు.సౌజన్య (22), శనివారం ఉదయం అనారోగ్య కారణంతో ఖమ్మం లోని ప్రైవేట్ ఆస్పత్రి నందు చికిత్స పొందుతూ మృతి చెందింది. కాగా విషయం తెలుసుకున్న భూక్యా.సురేష్ నాయక్ వారి స్వగృహం నందు మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు.నిరుపేద కుటుంబం కావడంతో దహన సంస్కారాల ఖర్చుల నిమిత్తం తన సొంత నిధులు 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించి అలాగే వారి ఆత్మకి శాంతి కలగాలని భగవంతునికి ప్రార్థించారు.అలాగే వారి కుటుంబాన్నీ ఓదార్చి కాంగ్రెస్ పార్టీ ఎల్ల వేళల అండగా ఉంటుందని భరోసా ఇచ్చి మనోధైర్యం కల్పించారు.ఈ సందర్భంగా వారితో పాటు ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ పాండు,బారుగూడెం శాఖ అధ్యక్షులు యాకోబు,కొంపల్లి.మహేష్,నవీన్ తదితరులు పాల్గొన్నారు

# ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులకు సన్మానం

ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు;

ఉద్యోగ విరమణ పొందిన పోలీస్, హోంగార్డు అధికారులకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ .. సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాద్యతయుతమైన విధులు నిర్వహించి పోలీస్ శాఖకు
ఎనలేని సేవలందించారని పోలీస్ కమీషనర్ కొనియాడారు.విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు.

**ఉద్యోగ విరమణ పొందిన వారు**

- ఏ.రామకృష్ణ రెడ్డి ఏఎస్ఐ మధిర రూరల్ పిసి
- డి. గోపాల్ రావు ఏఎస్ఐ ఎర్రుపాలెం పిఎస్.
- జే. రమేష్ ఏ ఆర్ ఎస్ ఐ
- కె. వేంకటేశ్వర్లు (హోంగార్డు)

ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లా& ఆర్డర్ ప్రసాద్ రావు, ఏ ఆర్ ఏ సి పి సుశీల్ సింగ్, ఆర్ ఐ కామరాజు, సురేష్, పోలీస్ అసోసియేషన్ ఇంచార్జి అధ్యక్షుడు వేంకటేశ్వర్లు, హోంగార్డు ఉపాధ్యక్షులు ఈ వెంకటేశ్వర్లు , ట్రెజరర్ నీరజ, జాయింట్ సెక్రెటరీ డి రామకృష్ణ, సిహెచ్ నాగరాజు, డి. రవిబాబు తదితరులు పాల్గొన్నారు.






# జర్నలిస్టుకి దక్కిన అరుదైన గౌరవం

◆ బండి కుమార్ కు గౌరవ డాక్టరేట్ ప్రదానం

ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:

ఖమ్మం జిల్లాకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ బండి కుమార్ కి అరుదైన గౌరవం దక్కింది. శనివారం దక్షిణ భారతదేశంలో తమిళనాడు రాష్ట్రంలోని కోయంబత్తూర్ ఊటీ లోని జెమ్ పార్క్ హోటల్ లో ఇంటర్నేషనల్ పెస్ యూనివర్సిటీ వారు నిర్వహించిన అవార్డుల ప్రదానం కార్యక్రమంలో జర్నలిస్టు ఖమ్మం జిల్లాకు చెందిన బండి కుమార్ కి గౌరవ డాక్టరేట్ అందజేశారు. డాక్టర్ పి.మోహన్ నాయర్, డాక్టర్ కిమ్, డాక్టర్ ఎ.గోపి కన్నన్, డాక్టర్ ఎస్.బాల మురగన్, డాక్టర్ ఎం. కదిర్వెల్, డాక్టర్ ఆర్. సురేష్ బాబు చే ఈ డాక్టరేటును ప్రధానం చేశారు. అనంతరం అవార్డు గ్రహీత డాక్టర్ బండి కుమార్ మాట్లాడుతూ... తాను రాసిన వార్తలను గుర్తించి ఈ గౌరవ డాక్టరేటును ప్రదానం చేసినందుకు ఇంటర్నేషనల్ పెస్ యూనివర్సిటీ వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా



ఉమ్మడి ఖమ్మం జిల్లా డిసిసిబి డైరెక్టర్, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ముఖ్య అనుచరుడు తుళ్లూరి బ్రహ్మయ్య, రాష్ట్ర కాంగ్రెస్ నేత బొర్రా రాజశేఖర్, కాంగ్రెస్ జిల్లా నాయకులు పరికపల్లి శ్రీనివాస్ గౌడ్, వైరా నియోజవర్గ ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు, ఓబీసీ జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, కాంగ్రెస్ నేత కమతం రామకృష్ణ, అధికారులు, జర్నలిస్ట్ మిత్రులు, ప్రజా సంఘాలు అభినందించి, శుభాకాంక్షలు తెలిపారు.

# ఆత్మీయ పలకరింపు పర్యటన చేసిన మోరంపూడి!

◆ మల్లూరు సతీమణి కు పరామర్శ!

సత్తుపల్లి, ఆర్ సి, తెలంగాణ ముచ్చట్లు:

ఖమ్మం జిల్లా వేంసూరు మండలంలో సీపీఎం జిల్లా కమిటి సభ్యులు మోరంపూడి పాండురంగరావు శనివారం ఆత్మీయ పలకరింపు పర్యటన చేశారు. దానిలో భాగంగా మండల పరిధిలోని మర్లపాడు గ్రామంలో నివసించే సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు, సీనియర్ జర్నలిస్టు మల్లూరు చంద్రశేఖర్ సతీమణి వెంకటేశ్వరి ఎడమ కాలుకు ఫ్యాక్చర్ అవగా ఈ నెల 19 న వైద్యులు సర్జరీ చేసిన విషయం విదితమే వేంకటేశ్వరీ ని పరామర్శించి, ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. సీపీఎం అండగా ఉంటుందని మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి అర్వపల్లి జగన్మోహన్ రావు ,సీనియర్ నేత అర్వపల్లి గోపాలరావు, మండల కమిటి సభ్యులు డంకర శ్రీను ,అర్వపల్లి వెంకటేశ్వరరావు,బూరుగు శ్రీదేవి,కావూరి భగత్ సింగ్,ఎండిమండల వెంకటేశ్వరరావు,గడిపర్తి మోహన్ రావు,చావా రమేష్ లు పాల్గొన్నారు.



# అచేతనంగా ఐక్యరాజ్యసమితి

డొనాల్డ్ ట్రంప్ రెండవసారి అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత, ఆయన విధానాలు ఐక్యరాజ్యసమితి (యుఎన్) దాని భద్రతా మండలి, ఇతర సంస్థలు గణనీయంగా బలహీనపడినాయి. ఉక్రెయిన్ రష్యా యుద్ధం, ఇజ్రాయెల్ గాజా (పాలస్తీనా) సంఘర్షణలు మానవ హక్కుల ఉల్లంఘనలు, మానవ జాతి హననం వైపు దారితీస్తున్నాయి. ఈ యుద్ధాలు అమెరికా నుండి ప్రత్యక్ష, పరోక్ష ఆర్థిక, ఆయుధ సహాయంతో సంవత్సరాలుగా కొనసాగుతున్నాయి. ప్రపంచంలో ఉగ్రవాదులకు నిలయాలుగా ఉన్న పాకిస్తాన్, అఫ్ఘానిస్తాన్ మొదలైన దేశాల్లో వారిని పెంచి పోషించింది అమెరికానే. వారికి ఆర్థిక సహాయం చేసింది, ఆయుధాలు సమకూర్చిందీ, సైనిక శిక్షణా కార్యక్రమాలు నిర్వహించిందీ అమెరికానే. ఈ సంఘర్షణలలో వేలాది సైనికులు, సామాన్య పౌరులు, మహిళలు, పిల్లలు, వృద్ధులు మరణిస్తున్నారు. గాజాలో ప్రజలు ఆకలి మంటలతో అల్లాడుతున్నారు, గాయాలతో సతమతమవుతున్నారు. ఇజ్రాయెల్ బాంబులతో వైమానిక దాడులు, అక్కడ ప్రజలకు తాగటానికి నీరు, తినటానికి ఆహారం, గాయాలకు, రోగాలకు ఔషధాలు అందకుండా చేస్తుంది. వారికి నిలువ నీడ లేకుండాపోయింది. ప్రాణభయంతో వృద్ధులు, స్త్రీలు, పిసిపిల్లలతో పడుతూ, లేస్తూ పరుగులు పెడుతున్నారు. స్కూళ్లు, వైద్యశాలలు, ప్రార్థనా మందిరాలు ఇజ్రాయెల్ బాంబులతో ధ్వంసమయ్యాయి. ఈ ఇజ్రాయెల్ క్రూరత్వం వెనుక అండదండలు అందించేది అమెరికానే. ప్రపంచ దేశాలు మానవత్వం మరచి ఈ రెండు దేశాలను ఎదిరించలేక చేతులుకట్టుకుని, చేవచచ్చి చోద్యం చూస్తున్నాయి. ఐక్యరాజ్యసమితి, ఇతర సభ్యదేశాల నుండి వచ్చే వైద్య సహాయాన్ని, ఆహారాన్ని ఇజ్రాయెల్ సైన్యం రాక్షసత్వంతో అడ్డుకుంటోంది. ఈ పరిస్థితులు ప్రపంచ శాంతి, స్థిరత్వాన్ని దెబ్బతీస్తున్నాయి. ట్రంప్ రెండవ పర్యాయంలో అమెరికా ఐక్యరాజ్యసమితి నుండి దూరమై, దాని నిధులను గణనీయంగా తగ్గించింది. 2025 ఫిబ్రవరిలో ట్రంప్ పరిపాలన ఐక్యరాజ్యసమితి మానవ హక్కుల మండలి (యుఎన్‌హెచ్ఆర్‌సి) నుండి ఉపసంహరించుకుని, పాలస్తీనా శరణార్థుల కోసం ఐక్యరాజ్యసమితి రిలీఫ్ అండ్ వర్క్ ఏజెన్సీ (యుఎన్ఆర్‌డబ్ల్యుఎ) నిధులను నిలిపివేసింది. అమెరికా, ఐక్యరాజ్యసమితి బడ్జెట్‌లో దాదాపు 25 శాతం వాటాను సమకూర్చే ప్రధాన దాతగా, ఈ నిధుల కోతలు యుఎన్ మానవతా కార్యక్రమాలను తీవ్రంగా దెబ్బతీశాయి. ఉదాహరణకు, యుఎన్ వరల్డ్ ఫుడ్ ప్రోగ్రామ్ మయన్మార్‌లో సహాయాన్ని తగ్గించవలసి వచ్చింది. భద్రతా మండలిలో అమెరికా వీటో అధికారాన్ని ఉపయోగించి, గాజాలో మానవతా కోణంలో యుద్ధ విరామం కోసం ఉద్దేశించిన ప్రతిపాదనలను అడ్డుకుంది. 2023 అక్టోబర్‌లో బ్రెజిల్ ప్రతిపాదించిన ఒక తీర్మానం, గాజాలో మానవతా సహాయానికి అవసరమైన విరామం కోసం పిలుపునిచ్చినప్పటికీ అమెరికా వీటో కారణంగా విఫలమైంది. ఈ చర్యలు ఐక్యరాష్ట్రాల సంస్థ శాంతి స్థాపన లక్ష్యాలను అమలు చేయడంలో విఫలమవడానికి దోహదపడ్డాయి. ఇప్పుడు అమెరికా నిధులు మంజూరు చేయకపోవడంతో ఐక్యరాజ్యసమితి నిర్వీర్యం అయింది. ఐక్యరాజ్యసమితి సభ్యదేశాలు ఏకగ్రీవంగా ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుపై యుద్ధం పేరుతో పసిబిడ్డలతో సహా మానవ మారణకాండను కొనసాగిస్తున్నందుకు అతనిపై చర్యలు తీసుకోవాలని కోరారు. అయినా తన వీటో పవర్‌తో అడ్డుకుంటుంది. ఉక్రెయిన్ రష్యా యుద్ధంలో ట్రంప్ పరిపాలన ఉక్రెయిన్‌కు సైనిక సహాయాన్ని నిలిపివేసి రష్యాతో శాంతి చర్చలను ప్రోత్సహించింది. 2025 ఫిబ్రవరిలో అమెరికా రష్యాతో రియాద్‌లో చర్చలు జరిపింది, ఉక్రెయిన్‌ను ప్రక్కన పెట్టి. ఈ చర్యలు ఉక్రెయిన్ భూభాగ సార్వభౌమత్వాన్ని రాజీచేసే అవకాశం ఉందని విమర్శలు వచ్చాయి. యుద్ధం కారణంగా ఐరోపాలో రక్షణ ఖర్చులు పెరిగాయి. నాటో భవిష్యత్తు అనిశ్చితంగా మారింది. ఈ యుద్ధం ప్రపంచ ఆర్థిక స్థిరత్వాన్ని, శక్తి సరఫరాను, ఆహార భద్రతను దెబ్బతీసింది. గాజా సంఘర్షణలో, ట్రంప్ విధానాలు ఇజ్రాయెల్‌కు అనుకూలంగా, పాలస్తీనియన్లకు వ్యతిరేకంగా ఉన్నాయి. 2025 ఫిబ్రవరిలో, ట్రంప్ గాజాను 'మధ్యధరా రివియెరా'గా మార్చడానికి పాలస్తీనియన్లను ఈజిప్ట్, జోర్డాన్‌కు బలవంతంగా తరలించాలని ప్రతిపాదించాడు. దీనిని ఐక్యరాజ్యసమితి సంస్థ జాతి శుద్ధీకరణగా ఖండిరచింది. ఈ ప్రతిపాదన అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించడమే కాక, ఈజిప్ట్, జోర్డాన్‌తో ఇజ్రాయెల్ శాంతి ఒప్పందాలను దెబ్బతీసే ప్రమాదం ఉంది. గాజాలో 47,552మంది పౌరులు మరణించారు. 111,629 మంది గాయపడ్డారు. ఇజ్రాయెల్ కక్షకట్టి బాంబు దాడులు చేస్తూనే ఉంది, ఎవరు హితబోధ చేసినా వినే పరిస్థితిలో లేదు. ఈ యుద్ధాలు పర్యావరణ విధ్వంసాన్ని కలిగించాయి. గాజాలో 69 శాతం భవనాలు ధ్వంసమయ్యాయి. 92 శాతం గృహాలు, 88 శాతం పాఠశాలలు నాశనమయ్యాయి. బాంబు దాడులు, అలాగే ఇంధన వినియోగం వాయు కాలుష్యాన్ని పెంచాయి. ఉక్రెయిన్ యుద్ధం శక్తి సరఫరా గొలుసులను అడ్డుకుంది, శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని పెంచింది, ఇది వాతావరణ మార్పులను తీవ్రతరం చేసింది. ట్రంప్ విధానాలు ఐక్యరాష్ట్రాల సంస్థను బలహీనపరిచి, ప్రపంచ శాంతి, స్థిరత్వాన్ని దెబ్బతీశాయి. అమెరికా ఏకపక్ష చర్యలు, నిధుల కోతలు, ఇజ్రాయెల్‌కు అనుకూల వైఖరి సంఘర్షణలను మరింత తీవ్రతరం చేశాయి. ఐక్యరాష్ట్రాల సంస్థ ఆదర్శాలు, లక్ష్యాలు అమలుకు నోచుకోవడం లేదు. ఈ సంక్షోభాన్ని ఎదుర్కోవడానికి, సభ్యదేశాలు సమష్టిగా బాధ్యత తీసుకొని, అంతర్జాతీయ చట్టాలను గౌరవించే విధంగా శాంతి చర్చలను ప్రోత్సహించాలి. ప్రపంచ శాంతికోసం ఐక్యరాష్ట్రాల సంస్థ బలోపేతం కావాలి. లేకపోతే మానవతా సంక్షోభాలు మరింత తీవ్రమవుతాయి.



## అందరికీ అమృతాహారం పాలు

నేడు పాలు లేదా పాల ఉత్పత్తులు వినియోగించని కుటుంబాలు లేవు. భారత్‌లో పాల వాడకం ఓ వారసత్వ సంపదగా, ఆరోగ్య ప్రదాయినిగా, కుటుంబ సభ్యుల అమృతాహారంగా నేటికీ ప్రముఖ స్థానాన్ని పొందింది. పాలను నేరుగా తాగడం, టీ రూపంలో వాడడం, పెరుగు/ మజ్జిగ అన్నంలో భాగం కావడం, పాల నుంచి తయారు చేసిన తీపి పదార్థాలను తినడం, పాలతో తయారైన శీతల పానీయాలు వాడడం, నెయ్యి లేదా వెన్న వినియోగించడం సర్వసాధారణంగా కనిపిస్తుంది. వైజ్ఞానిక శాస్త్రం, సుస్థిరాభివృద్ధి, సామాజిక ప్రభావం, డిజిటల్ విప్లవం, ఇన్నొవేషన్, ప్రజారోగ్య విభాగాల ప్రత్యక్ష ప్రభావం పాల ఉత్పత్తుల రంగాలపై పడుతున్నాయి. పాల ఉత్పత్తులు పెరగడంతో భారత్‌లో శ్వేత విప్లవం ఊపందుకుంది. నేడు శ్వేత విప్లవంతో పాటు హరిత, పరిశుభ్రత, భవిష్యత్తుకు అనుకూల అందుగులు పడుతున్నాయి. 1992లో ప్రపంచ పాల ఉత్పత్తి 524 మిలియన్ టన్నులు ఉండగా, 2024లో 979 మిలియన్ టన్నుల వరకు పెరిగింది. కేవలం భారత్‌లోనే 2023 - 24లో పాల ఉత్పత్తి 239.3 మిలియన్ టన్నులుగా నమోదు అవుతూ ప్రపంచంలోనే అత్యధిక పాల ఉత్పత్తి చేసే దేశంగా నిలుస్తున్నది. గత దశాబ్ద కాలంలో భారత్‌లో పాల తలసరి ఉత్పత్తి 48 శాతం పెరగడం గమనించారు. పాలను ఉత్పత్తి చేయడం, డైరీ ఉత్పత్తులను అందుబాటులోకి తేవడం, అన్ని వర్గాల ప్రజలకు, ముఖ్యంగా పేద పిల్లలకు పాలను అందుబాటులోకి తీసుకురావడం నిరంతరం జరగాలి. భారతీయుల భోజనంలో పాల పదార్థాలు ప్రధాన స్థానాన్ని ఆక్రమించాయి. 2024-25 వివరాల ప్రకారం భారత్‌లో 239.30 మిలియన్ టన్నులు, యూరోపియన్ యూనియన్‌లో 149.63 మిలియన్ టన్నులు, యూఎస్‌లో 102.66 మిలియన్ టన్నులు, చైనాలో 43.95 మిలియన్ టన్నులు, రష్యాలో 32.50 మిలియన్ టన్నులు, బ్రెజిల్‌లో 27.99 మిలియన్ టన్నులు, న్యూజిలాండ్‌లో 61. 32 మిలియన్ టన్నుల పాలు ఉత్పత్తి అవుతున్నాయి. క్షీర గ్రంథులు కలిగిన క్షీరదాలు లేదా మమ్మేల్స్ నుంచి పాలు విడుదల అవుతాయి. అత్యధిక పోషకాలు కలిగిన గాఢ తెల్లని ద్రావణాన్ని పాలు అని పిలుస్తాం. నేడు క్షీర ఉత్పత్తుల ఉద్యమం కొనసాగుతున్న భారత్ సగర్వంగా 01 జూన్ రోజున "ప్రపంచ పాల లేదా క్షీర దినోత్సవం (వరల్డ్ మిల్క్ డే)" పాటిస్తున్నది. పాల ఉత్పత్తి పెరగడంతో పోషకాహార అవగాహన కలిగిన వినియోగదారులు, ఆవిష్కరణలతో కూడిన కంపెనీలు, అమిత అంకితభావం కలిగిన సుస్థిరాభివృద్ధి సుసాధ్యం అవుతున్నది. పాలలో కాల్షియం (29%), విటమిన్ డి(25%), పొటాషియం, ప్రోటీన్లు(17%), మెగ్నీషియం, సెలీనియం, ఫాస్ఫరస్(23%), విటమిన్ బి-12(15%), రైబోఫ్లావిన్(23%) లాంటి పలు ప్రధాన పోషకాలు ఉంటాయి. పాల ఉత్పత్తులతో గ్రామీణ రైతు కుటుంబాలు ప్రత్యామ్నాయ మార్గాల్లో ఆదాయం పెంచుకోవడానికి అధిక కృషి జరుగుతోంది. పాల ఉత్పత్తులను తయారు చేసే డైరీ పరిశ్రమలు భారత్‌లో అధికంగా ఉన్నాయి. ఐరాసలోని "ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్" చొరవతో "ప్రపంచ పాల దినోత్సవం" కొనసాగుతున్నది. 2025 ప్రపంచ పాల దినం ఇతివృత్తంగా "డైరీ ఉత్పత్తుల శక్తిని తెలుసుకుందాం" అనే అంశాన్ని తీసుకొని ప్రచారం చేస్తున్నారు. పాల చేసే మేలును తలుచుకుందాం, పాలను మన భోజనంలో భాగం చేసుకుందాం. ప్రపంచ పాల దినోత్సవం వేదికగా పాల ప్రాధాన్యాన్ని వివరించడం, పాల వినియోగాన్ని పెంచడం, సంపూర్ణ ఆరోగ్య సిద్ధికి పాలను అమృతాహారంగా ప్రతి రోజు అన్ని వయస్సుల ప్రజలు, ముఖ్యంగా పిల్లలు విధిగా వాడడం లాంటి లక్ష్యాలను అధిగమించడానికి కృషి జరుగుతుంది. నేడు మన సమాజంలో పేద వర్గాలను పాల వినియోగం వైపు మరల్చగలిగితే రేపటి ప్రజారోగ్యం పక్కా అవుతుంది, నేటి పిల్లలు రేపటి ఆరోగ్య పౌరులు అవుతారు.



# చిన్నారుల భవిష్యత్తు అంధకారమేనా!

నిరక్షరాస్యత నిర్మూలనే ధ్యేయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏటా కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నా- దేశంలో బాలలందరికీ విద్య గగన కుసుమమే అవుతోంది. సార్వత్రిక విద్యా వ్యాప్తికి ప్రభుత్వాలు పలు పథకాలు చేపట్టినా ఇంకా అధిక శాతం పిల్లలు విద్యాగంధం లేక బాలకార్మికులు గానే ఉండి పోతున్నారు. బాలల శ్రేయస్సుకు కృషి జరుగుతున్నా ఆచరణలో ఫలితాలు కానరావడం లేదు. పాఠశాల సౌకర్యాలు లేక కొందరు, అవి ఉన్నా వివిధ కారణాల రీత్యా బడికి వెళ్లలేక మరికొందరు బాలలు తమ ఉజ్వల భవిష్య త్తును అంధకార మయం చేసుకుంటున్నారు.ఆర్థిక, రాజకీయ, సామాజిక అంశాలతో ముడివడి సంక్షేమ పథకాలకు నోచుకోక, చదువు చెప్పించే స్థోమత లేక ఎందరో పేద తల్లిదండ్రులు గత్యంతరం లేని స్థితిలో చిన్నారులపై భారాన్ని మోపుతున్నారు. హోటళ్లు, కిరాణా దుకాణాలు, ఫ్యాక్టరీలు, మిల్లులు, క్వారీలు, గనులకు తమ పిల్లలను పనికి పంపు తున్నారు. వ్యవసాయ పనులకు కొందరు బాలలు వెళుతున్నారు. చివరికి కొందరు పిల్లలను భిక్షాటన వృత్తిలోకి బలవంతంగా నెడుతున్నారు. వివిధ రంగాలలో బాలకార్మికులు అవస్థలు పడుతూ అనుక్షణం శ్రమిస్తున్నారు. కొన్ని సందర్భాల్లో పెద్దలు చేయాల్సిన పనులను సైతం వీరే చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలకు నీళ్లు వదిలి బాలల చేత వెట్టిచాకిరీ చేయించు కుంటున్నా, వారికి విముక్తి కలిగించాలన్న ధ్యాస సంబంధిత అధికారుల్లో లేకపోవడం బాధాకరం. యజమానులు చెప్పిందే చట్టంగా, వారు చేసేదే సంక్షేమంగా పరిస్థితులున్నా కార్మికశాఖ అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. అప్పడప్పుడు తూతూ మంత్రంగా దాడులు చేస్తున్నా దోషులకు ఎలాంటి శిక్షలు పడడం లేదు. 14 సంవత్సరాల లోపు పిల్లలందరికీ - ఉచిత నిర్బంధ విద్యను అమలు చేయాలని భారత రాజ్యాంగం లోని 24వ నిబంధన స్పష్టం చేస్తున్నా అది కాగితాలకే పరిమితమవడం శోచనీయం. పేదరికం కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో పసి పిల్లల బంగారు కలలు చెదిరి పోతున్నాయి. పాలబుగ్గల లేత వయసులో వారు కార్మికులుగా మారడం బాధాకరం. కార్మిక చట్టాలకు విరుద్ధంగా పిల్లల చేత పని చేయించు కునే యాజమాన్యాలు తగిన వేతనాలు ఇవ్వడం లేదు. పిల్లలు పనిచేసే చోట తగిన రీతిలో భద్రతా సౌకర్యాలను కల్పించక పోవడం ఆక్షేపణీయం. ప్రాథమిక హక్కులను పేర్కొన్న రాజాంగంలోని 3వ ప్రకరణంలోని 15(8)వ అంశం బాలల కోసం ప్రత్యేక శాసనాలు చేసే అధికారం ప్రభుత్వానికి కలుగజేస్తున్నది. 28వ అధికరణం ప్రకారం బాలలను వ్యాపార వస్తువుగా మార్చడం, నిర్బంధ సేవలను చేయించు కోవడం అపరా ధంగానే పరిగణించాలి. 14 సంవత్సరాల లోపు పిల్లలను కర్మాగారాలలో, గనులలో, ఇతర ప్రమాదకరమైన పనులలో నియమించడాన్ని 24వ ఆర్టికల్ నిషేధించింది. 39(ఇ) ప్రకారం బాలలను వారి వయసుకు తగని, శక్తికి మించిన పనులలో నియమించ రాదు. పేదరికాన్ని సాకుగా చేసుకుని బాలలను పనుల్లో నియ మించడం నిషేధించాలని రాజ్యాంగం ఆదేశి ంచింది. కఠిన చట్టాలు ఎన్ని ఉన్నా చాలామంది పిల్లలు బాల కార్మికులు గానే మిగిలి పోతున్నారు. రాజ్యాంగంలో పేర్కొన్న నిర్బంధ ప్రాథమిక విద్య ఈనాటికీ ఫలించని కలగానే మిగిలి పోతున్నది. ప్రపంచ బాలకార్మి కుల్లో మూడవ వంతు మంది మన దేశంలోనే ఉన్నారని ఒక అంచనా. దీంతో బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నాయి. 5 నుండి 15 సంవత్సరాల లోపు వయసు గల పిల్లలందరినీ పాఠశాలల్లో చేర్పించేందుకు పలు కార్యక్రమాలను చేపట్టారు. పాఠశాలలో నమోదు కాని, మధ్యలో మానివేసిన, అర్హతగల పిల్లల సమగ్ర వివరాలను సేకరించి వారిని తిరిగి తరగతులకు పంపేందుకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించి, ఆచరణాత్మక చర్యలను చేపట్టారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చదువుల పండగ పేరుతో 2002 ఆగస్టు 1 నుండి 10వరకూ, 2003 సంవ త్సరం నవంబర్ 24 నుండి 29వరకూ బడి బయట ఉన్న పిల్లలనందరినీ పాఠశాలలలో చేర్పించే బృహత్ కార్యక్రమాన్ని అమలు చేశారు. ఆ తర్వాత ఏటా ఆ కార్యక్ర మాన్ని అమలు చేస్తునే ఉన్నారు. అయినా ఆశించిన స్థాయిలో ఫలితాలు రావడం లేదన్నది వాస్తవం. అధికార యంత్రాంగం చిత్తశుద్ధితో కృషి చేస్తున్నట్లు చెబుతున్నా బాల కార్మికులు వివిధ పనుల్లో కొనసాగుతూనే ఉన్నారు. బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించ డానికి, నిర్బంధ ప్రాథ మిక విద్య అమలుకు మరింతగా చర్యలు చేపట్టవలసి ఉంది. ముందుగా వారి తల్లిదండ్రులకు చదువు పట్ల అవగాహన కలిగించాలి. బాలకార్మికులకు వసతి సైతం కల్పించేలా ప్రత్యేక పాఠశాలలను ఏర్పాటు చేయాలి. నిరుపేద కుటుంబాల్లో ఆర్థిక సమస్యలను తొలగించేలా వారికి సంక్షేమ పథకాలను అమలు చేయాలి. పిల్లల సంపాద నపై ఆధార పడకుండా తల్లిదండ్రులకు సాధికారత కల్పించాలి.

# ఆర్థిక వ్యవస్థపై అంకెల గారడీ

భారతదేశం 4 ట్రిలియన్ల డాలర్ల జిడిపి మార్క్‌ను దాటి, జపాన్‌ను అధిగమించి ప్రపంచంలో నాల్గవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. ఇది గొప్ప విజయమని వేడుక చేసుకుంటున్నారు. కానీ నిశితంగా పరిశీలిస్తే ఆనందాన్ని తగ్గించే ముఖ్యమైన ఆర్థిక సవాళ్లు వెల్లడవుతాయి. ఈ వృద్ధి చేరిక గురించి ఎన్నో ప్రశ్నలు తలెత్తుతాయి. తక్కువ తలసరి జిడిపి ద్వారా దెబ్బతిన్న మైలురాయి భారతదేశం మొత్తం జిడిపి 1.4 బిలియన్లకు పైగా ఉన్న, అధిక జనాభాను ప్రతిబింబిస్తున్నప్పటికీ, దాని తలసరి జిడిపి వేరే కథను చెబుతుంది. భారతదేశం 2,878 డాలర్ల వద్ద ఉంది. జపాన్ 33,138 డాలర్లు, యుకె 55,000 డాలర్లు కంటే చాలా వెనుకబడి ఉంది. ఈ స్పష్టమైన అసమానత ఆర్థిక వృద్ధి ప్రయోజనాలు సగటు పౌరుడికి చేరడం లేదని, వ్యక్తిగత శ్రేయస్సు కోట్లాది మందికి అందుబాటులో లేదు. రైతాంగం, కార్మికులు, విద్యార్థులు, నిరుద్యోగులు, ఉద్యోగస్థులు దుర్భర పరిస్థితులు ఎదుర్కొంటున్నారు. ఆర్థికమాంద్యం సంకేతాలు ఇటీవల డేటాని పరిశీలిస్తే ఆందోళనకరమైన చిత్రాన్ని చిత్రీకరిస్తుంది. గృహ పొదుపులు ఫైనాన్షియల్ ఇయర్ 2020లో 11.61 లక్షల కోట్ల నుంచి ఫైనాన్షియల్ ఇయర్ 25లో 6.52 లక్షల కోట్లకు పడిపోయాయి. ఇది తగ్గిన ఆర్థిక భద్రతను సూచిస్తుంది. ఫైనాన్షియల్ ఇయర్ 25 లో బంగారంపై రుణాలు 71% పెరుగుదల చాలా మంది భారతీయులు ప్రాథమిక అవసరాలను తీర్చడానికి ఆస్తులు రద్దు చేస్తున్నారు అని సూచిస్తుంది. వినియోగదారు మార్కెట్ కూడా ఇబ్బందిపడుతున్నాయి. ఫైనాన్షియల్ ఇయర్ 2025లో ఆటో అమ్మకాలు 6% స్వల్పంగా పెరిగాయి. ద్విచక్ర వాహనం, వినియోగ వస్తువులు (ఎఫ్ఎంసిజి) అమ్మకాలలో మందగమనంతోపాటు, బలహీనమైన డిమాండ్‌ను సూచిస్తున్నాయి. ఆర్థిక బాధ, మానవ నష్టం ఈ సవాళ్ల మానవ నష్టం ఆందోళనకరమైనది. ఆర్థిక సంక్షోభం రోజుకు 19 ఆత్మహత్యలతో ముడిపడి ఉంది. ప్రతి గంటకు ఇద్దరు రైతులు తమ ప్రాణాలను బలిగొంటారు. ఈ గణాంకాలు వ్యవసాయంలో లోతుగా పాతుకుపోయిన సమస్యలను విస్తృతమైన ఆర్థిక ఒత్తిడిని సూచిస్తున్నాయి. అప్పు, నిరుద్యోగాన్ని పరిష్కరించడానికి లక్ష్యంగా చేసుకున్న జోక్యాల అవసరాన్ని నొక్కిచెబుతున్నాయి. మధ్యతరగతి పోరాటాలు, తక్కువ వేతనాలు భారతదేశ మధ్య తరగతి, తరచుగా ఆర్థిక వృద్ధికి ఇంజిన్‌గా పరిగణించబడుతుంది. తీవ్ర ఒత్తిడిలో ఉంది. సగటు మధ్య తరగతి ఆదాయం సంవత్సరానికి రూ. 2.6 లక్షలు (నెలకు రూ. 22,000). ఇది 1820లో వలస రాజ్యాల ముందు భారతదేశంతో పోల్చదగిన స్థాయి. ద్రవ్యోల్బణంతో కలిసిన ఈ స్తబ్దత కొనుగోలు శక్తిని తగ్గించింది. అదనంగా, భారతదేశం సగటు గంట వేతనం ప్రపంచవ్యాప్తంగా ఐదవ అత్యల్ప స్థానంలో ఉంది. ఇది నైపుణ్యం కలిగిన, నైపుణ్యం లేని కార్మికులను తక్కువ ఆదాయ చక్రంలో బంధిస్తుంది. వ్యవస్థాగత సమస్యలు కఠినమైన ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. ఆర్థిక కథనం వ్యవస్థాగత సవాళ్లతో మరింత క్లిష్టంగా ఉంది. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కింద ఉద్యోగాలకు పెరుగుతున్న డిమాండ్ గ్రామీణ ప్రాంతాల్లో నిరంతర నిరుద్యోగాన్ని సూచిస్తుంది. జనాభాలో దాదాపు 60% మంది 800 మిలియన్లకు పైగా భారతీయులకు ప్రభుత్వం ఉచిత రేషన్ పంపిణీ విస్తృతమైన పేదరికం, ఆహార అభద్రతను హైలైట్ చేస్తుంది. సమగ్ర వృద్ధికి పిలుపు భారతదేశంలో నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగడం గర్వకారణం అయినప్పటికీ, జీవన ప్రమాణాలను మెరుగుపరచకపోతే జిడిపి పరిమాణం మాత్రమే ఖాళీ కొలమానం అని నిపుణులు తెలుపుతున్నారు. ప్రజల శ్రేయస్సులో పురోగతికి సరైన అర్థం ఉండాలి. దేశంలో కోట్లాది మంది ప్రాథమిక అవసరాల కోసం పోరాడుతుంటే, దేశం నాలుగవ పెద్ద ఆర్థిక వ్యవస్థ అయింది అని సంబరపడాలా?.విధాన నిర్ణేతలు సమగ్ర వృద్ధిని నిర్ధారించడం, నాణ్యమైన ఉద్యోగాలను సృష్టించడం ఆదాయ అసమానతలను పరిష్కరించడం వంటి సవాలును ఎదుర్కొంటున్నారు. ఈ ప్రయత్నాలు లేకుండా, భారతదేశ ఆర్థిక మైలురాయి దాని పౌరుల వాస్తవాల నుండి డిస్‌కనెక్ట్ చేయబడిన గణాంకాలుగా మిగిలిపోయే ప్రమాదం ఉంది. ప్రజలకు విద్య, ఆరోగ్యం, ఆహారం, పర్యావరణం, మెరుగైన జీవనం, సాధికారత వైపు అడుగులు వేయకుండా కేవలం అంకెల గారడీ నమ్ముకొని సంబరపడితే తీవ్ర అనర్థాలకు దారితీస్తుంది. వాపును చూసుకొని బలమనుకుంటే అంతే సంగతి.




తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU

ఎడిటర్: పొల్లెపాక రాజేష్

తెలుగు దిన పత్రిక

# నూతన వధూవరులు ఆశీర్వదించిన అశోక్ కుమార్

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**



అడ్డాకుల మండల గ్రామానికి చెందిన, మునగల శెట్టి ఏసేపు ద్వితీయ కుమారుడు ఎం.ప్రవీణ్ & ఆర్.శ్రావణి గార్ల వివాహం స్థానిక ఎంపీ చర్చ్ అడ్డాకులలో శనివారం ఘనంగా జరిగింది. తన మేనల్లుడి వివాహ కార్యక్రమంలో వనపర్తి జిల్లా నేటి వాస్తావాలు స్టాపర్ ఎస్.అశోక్ కుమార్ స్వయంగా పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బండి రాజు జిల్లా స్టాపర్ వనపర్తి,పాల్గొన్నారు.



# చింతకాని సొసైటీ ఆధ్వర్యంలో రైతులకు విత్తనాల అమ్మకం

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

శనివారం చింతకాని సొసైటీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సొసైటీ రైతులకు జిలుగు, జనుము,వరి విత్తనాలు అమ్మకం ప్రారంభించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న చింతకాని తహసీల్దార్ కూరపాటి అనంతరాజులు మాట్లాడుతూ ప్రభుత్వం అనుమతి వున్న దుకాణాల నుండి మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని, నకిలీ విత్తనాలు కొనుగోలు చేసి రైతులు నష్టపోవద్దు అని కోరారు..మరియు సంఘ అధ్యక్షులు కొండపల్లి శేఖర్ రెడ్డి మాట్లాడుతూ విత్తనాల గురించి రైతులు ఆందోళన చెందవలసిన అవసరంలేదని, రైతులకు కావలసిన మేరకు విత్తనాలు అందించుటకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు... అలాగే రాష్ట్రప్రభుత్వం రైతులు రబీలో పండించిన వరి ధాన్యం కొనుగోలు చేసిన తరువాత రైతులకు రావాల్సిన డబ్బులు మూడు రోజుల్లో వారి ఖాతాలో జమచేసినందుకు రైతులు రాష్ట్రప్రభుత్వానికి అభినందనలు తెలియజేసున్నట్టు తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఏ ఓ మానస, కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు కొప్పుల గోవింద రావు, సంఘ ఉపాధ్యకులు ఎం.రవి, డైరెక్టర్స్ కె.మనోహర్ బాబు,టి.కోటేశ్వరరావు, కార్యదర్శి శ్రీనివాస్ రావు, రైతులు పాల్గొన్నారు...







# ఘనంగా తెలంగాణ ఆదివాసి కాంగ్రెస్ బునియాడి కార్యకర్త సమ్మేళనం!

## పాల్గొన్న సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి


**సత్తుపల్లి, తెలంగాణ ముచ్చట్లు:**

కిన్నెరసాని లో తెలంగాణ ఆదివాసీ కాంగ్రెస్ బునియాడి కార్యకర్త సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొన్న సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కిన్నెరసాని గురుకుల పాఠశాల లో తెలంగాణ రాష్ట్రంలో ఆదివాసి జాతి గొప్పతనం, వారి జీవన శైలి, వారి జీవన మనుగడలో వచ్చిన మార్పులు మరియు ఆనాడు ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వం ఆదివాసీలకు చేసిన సహాయ సహకారాలు మరియు ఆదివాసీల హక్కుల గురించి ఈ సమ్మేళనంలో మాట్లాడటం జరిగింది. ఆదివాసి జాతులకు కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని, వారు ఇంకా ఎంతో అభ్యున్నత స్థాయికి ఎదగాలని, లంబాడీల మరియు కోయ డాన్స్ కళాకారులతో అలరించడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర ఆదివాసి సమ్మేళన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ , తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , కొత్తగూడెం భద్రాద్రి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు ఉమ్మడి ఖమ్మం జిల్లా సహచర శాసనసభ్యులు మరియు తెలంగాణ రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్లు తో కలిసి పాల్గొన్న సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాఘమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్.

# తప్పుడు రిపోర్టులు ఇస్తున్న ఆల్ఫా స్కానింగ్ సెంటర్!

- ఆరు నెలల గర్భిణీకి తొమ్మిది నెలల రిపోర్ట్ ఇచ్చిన నిర్వాహకులు!
- స్కానింగ్ సెంటర్ పై ఆగ్రహం వ్యక్తం చేసిన గర్భిణీ బంధువులు!

**సత్తుపల్లి, తెలంగాణ ముచ్చట్లు:**



స్థానిక సత్తుపల్లి పట్టణంలో రోగుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని స్కానింగ్ సెంటర్ తప్పుడు రిపోర్టు ఇచ్చి డబ్బులు దండుకోవటంలో దిట్టగా ఓ స్కానింగ్ సెంటర్ వెలుగులోకి వచ్చింది. ఇటీవల కాలంలో కొందరు వైద్యులు వచ్చి రానీ వైద్యం చేయటంతో ప్రజల ప్రాణాలు గాల్లో కలిసిపోయిన సంఘటనలు ఉండగా, తప్పుడు స్కానింగ్ రిపోర్టుతో మరికొందరు ప్రాణాలు గాల్లో కలిసిపోయిన సంఘటనలు సత్తుపల్లి పట్టణంలో గతంలో జరిగాయి. వచ్చిరాని వైద్యంతో కొందరు తప్పుడు రిపోర్టులు ఇచ్చే స్కానింగ్ సెంటర్ల పట్ల ఆరోగ్య ఉన్నతాధికారులు పట్టించుకోకుండా తప్పుడు పత్రాలు ఇచ్చే వారితో మిలాకత్తు అవటం వల్లే వారు ఈ విధంగా రెచ్చిపోతున్నారని ప్రజాస్వామ్య వాదులు ఆ శాఖ తీరుపై ఆరోపిస్తున్నారు. తాజాగా సత్తుపల్లిలో శుక్రవారం జరిగిన సంఘటన గురించి బాధితులు తెలుపు వివరాలు ఈ విధంగా ఉన్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేటకు చెందిన ఆరు నెలల గర్భిణీ పండూరి అనూష ఈనెల 19న సత్తుపల్లి లోని లలిత కుమారి వైద్యశాలకు పరీక్ష నిమిత్తం వెళ్ళగా స్థానిక ఆల్ఫా స్కానింగ్ సెంటర్ కు వైద్యురాలు గర్భిణిని రిఫర్ చేశారు. నిర్వాహకులు ఆరు నెలల గర్భిణీ ని స్కానింగ్ తీసి జ్యోతి అనే పేరు మీద తొమ్మిది నెలల గర్భిణీ గా రిపోర్ట్ ఇవ్వటం జరిగింది. ఈ రిపోర్టును స్థానిక వైద్యురాలికి చూపించడంతో రిపోర్టు ఆధారంగా మందులు ఇవ్వటంతో అనూష ఈ మందులు వాడటంతో కడుపులో తీవ్రమైన నొప్పి రావడంజరిగిందని భర్త పండూరి కిరణ్ బంధువులు విలేకరులకు తెలిపారు. వారం అనంతరం స్కానింగ్ నిర్వాహకులు మా రిపోర్టు మీ దగ్గర ఉందని ఫోన్ చేయటంతో అనూష బంధువులు రిపోర్టు పరిశీలించగా జ్యోతి అని పేరుతో ఉండటంతో అవాక్కయ్యారు. ఆల్ఫా సెంటర్ నిర్వాహకులు రాకేష్ దృష్టికి తీసుకెళ్లగా ఇది చిన్న విషయం మరల స్కానింగ్ చేస్తానని ప్రతి చెప్పటంతో బంధువులు ఆగ్రహంతో ఆయనపై ధ్వజమెత్తారు. కడుపులో ఉన్న బిడ్డకు తప్పుడు స్కానింగ్ వల్ల ఏమైనా ప్రమాదం జరిగితే ఆల్ఫా స్కానింగ్ నిర్వాహకులు పై చర్యలు తీసుకునే అంతవరకు సంబంధిత ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనరసింహం, జిల్లా ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్తానని వదిలిపెట్టే ప్రసక్తి లేదని భర్త పండూరి కిరణ్ పత్రికలకు తెలిపారు. బాధితులకు తప్పుడు రిపోర్టులు ఇచ్చారు ఏమిటి అని ఆల్ఫా స్కానింగ్ నిర్వాహకులు రాకేష్ ను శుక్రవారం అడగగా మీకు చెప్పే అంత టైం నాకు లేదు, ఎంత మందికి సమాధానం చెప్పాలి రాసుకుంటే రాసుకోండి నాకు ఉన్నతాధికారులు సపోర్ట్ ఉంది ఏమి కాదు అని వివరణ ఇచ్చారు.

డి ఎం అండ్ హెచ్ ఓ వివరణ,సత్తుపల్లి ఆల్ఫా స్కానింగ్ సెంటర్ తప్పుడు రిపోర్టులు ఇస్తూ రోగాలను ఇబ్బంది పెడుతున్నారని ఖమ్మం డిఎం అండ్ హెచ్ ఓ కళావతి బాయ్ దృష్టికి శుక్రవారం తీసుకెళ్లగా విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని ఆమె అన్నారు.



# బిఆర్ఎస్ సోషల్ మీడియా ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

- పోస్టర్ ఆవిష్కరణ చేసిన బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్

**వనపర్తి, తెలంగాణ ముచ్చట్లు:**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బిఆర్ఎస్ సోషల్ మీడియా ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ తెలిపారు. ఉచిత కంటి వైద్య శిబిరం వాల్ పోస్టర్ను శనివారం వనపర్తి పాలిటెక్నిక్ కళాశాల ఆవరణంలో బిఆర్ఎస్ నాయకులు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా గట్టు యాదవ్ మాట్లాడుతూ..జూన్ 2,తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా..వనపర్తి బిఆర్ఎస్ సోషల్ మీడియా అధ్యక్షులు మాధవరావు సునీల్ వాల్మీకి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ సాయి నేత్రాలయ కంటి ఆసుపత్రి సంయుక్తంలో ఉచిత కంటి వైద్య శిబిరం వనపర్తి జిల్లా ప్రజలు వినియోగించుకోవాలని తెలపడం జరిగింది.అభయాంజనేయ రామలింగేశ్వర స్వామి దేవస్థానం దగ్గర, 20వ వార్డు,గాంధీనగర్, వనపర్తి ప్రజలు, పార్టీ శ్రేణులు అందరు ఈ శిబిరంలో పాల్గొనాలి అని కోరడం జరిగింది.ఈ సందర్భంగా పోస్టర్ ఆవిష్కరణ లో జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్,మీడియా సెల్ కన్వీనర్ నందిమల్ల అశోక్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ లక్ష్మా రెడ్డి, మాణిక్యం, ర్యాల కృష్ణయ్య రెడ్డి, దేగ మహేశ్వర,తిరుపతయ్య యాదవ్, ధర్మనాయక్,సూర్యావంశం గిరి, జోహెబ్ హుస్సేన్,సునీల్ వాల్మీకి,చిట్యాల రాము ,అలీం,యుగేందర్ రెడ్డి,సయ్యద్ జమీల్,జహంగీర్,కుమ్మరి సత్యం,నాయక్,నరసింహ ,కరుణాకర్ ,బాలరాజు ,మునికుమార్ ,రామస్వామి, నందిమల్ల సుబ్బు, సౌమ్య నాయక్ మరియు ముఖ్యులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే పుట్టినరోజు

**బెల్లంపల్లి, తెలంగాణ ముచ్చట్లు:**

బెల్లంపల్లి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య పుట్టినరోజు పురస్కరించుకొని జనహిత సేవాసమితి ఆధ్వర్యంలో శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకుల సహకారంతో నిరుపేదలకు కాంటా చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భోజనం అందించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ నాయకులు, జనహిత సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.







# ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పట్టాల పంపిణీ

కోరుట్ల, మే 31(ఎ.ఎం.ఎస్): జగిత్యాల జిల్లా కోరుట్ల మండలంలోని మోహన్ రావు పేట రైతు వేదికలో శనివారం వెంకటాపూర్, గుమ్మలాపూర్ , సంగేమ్, నాగులపెట్, మోహన్ రావు పేట్, గ్రామాలకు సంబంధించిన ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలను జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా నిర్వహించామన్నారు.

# అవగాహన ర్యాలీ

ధూమపానం చేయడం ఆరోగ్యానికి హానికరమని జిల్లా వైద్య శాఖ అధికారి జయ చంద్రమోహన్ అన్నారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకొని శనివారం నారాయణపేట ఆర్డీవో కార్యాలయం వద్ద అవగాహన ర్యాలీని జండా ఊపి ప్రారంభించారు. వీర సావర్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రజలు ధూమపానం, పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలని చెప్పారు. అధికారులు పాల్గొన్నారు.



# ఫిష్ ఆయిల్ తీసుకుంటే ఇన్ని లాభాలా..?

మంచి ఆరోగ్యం కోసం మంచి పోషకాహారం చాలా ముఖ్యం. ఆహారంతో పాటుగా శరీరానికి కొన్ని రకాల నూనెలు, కొవ్వులు కూడా తప్పనిసరిగా అవసరం. మంచి కొవ్వులు అనేవి శరీర కండరాలకి అవసరం. వాటిలో ఒకటే చేప నూనె. ఆహారంలో చేపల్ని తరచూ తినడం వల్ల మన శరీరానికి కావాల్సిన చేప నూనె సమృద్ధిగా అందుతుంది. లేదంటే.. చేప నూనె సప్లిమెంట్స్‌ని తీసుకోవడం వల్ల కూడా అందుతుంది. ఫిష్ ఆయిల్ అనేది చేపల నుంచి తీసిన ఒక రకమైన నూనె. ఫిష్ ఆయిల్‌లోని గుణాలు హార్ట్ హెల్త్, బ్రెయిన్ హెల్త్, ఇతర హెల్త్ బెనిఫిట్స్ అనేకం ఉన్నాయి. ఫిష్ ఆయిల్ బెస్ట్ యాంటీ ఆక్సిడెంట్‌గా కూడా పనిచేస్తుంది. ఇది అనేక చర్మ వ్యాధులు, ఇన్ఫెక్షన్స్ నుండి రక్షించడంలో సాయపడుతుంది. ఒక గ్రాము ఫిష్ ఆయిల్‌లో సుమారు 300 నుంచి 500 మిల్లీగ్రాముల ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ లభిస్తాయి. ఇవి ఇన్‌ఫ్లమేషన్‌ను తగ్గిస్తాయి. చేపనూనెలో ఎక్కువగా ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ అనే యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్. దీంతో అనేక ఆరోగ్య సమస్యల నుంచి దూరంగా ఉండొచ్చు. ఇది చర్మ ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. పలు అధ్యయనాల ప్రకారం.. ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ తీసుకుంటే మీ గుండె ఆరోగ్యం, బ్రెయిన్ హెల్త్‌తో పాటు చాలా హెల్త్ బెనిఫిట్స్ ఉన్నాయి. ఫిష్ ఆయిల్‌తో గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. చేపనూనెలో ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలు, ఐకోసాపెంటోనోయిక్ ఆమ్లం, డోకోసాహెక్సనోయిక్ ఆమ్లం. ఇది ట్రైగ్లిజరైడ్స్ స్థాయిని తగ్గించడంలో మెడిసిన్‌లా పనిచేస్తుంది. ఇది గుండె జబ్బులా ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది. ఫిష్ ఆయిల్‌తో గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఫిష్ ఆయిల్ క్యాప్సుల్‌లో 400 నుంచి 1000 ఐయూ పరిమాణంలో విటమిన్ డి లభిస్తుంది. ఎముకలను బలంగా మార్చడంలో ఇది సహాయపడుతుంది. విటమిన్ డి కాల్షియం శోషణను కూడా మెరుగుపరుస్తుంది. ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ తీసుకుంటే శ్వాసకోశ సమస్యలు తగ్గుతాయి. ముఖ్యంగా, ఒమేగా 3 కొవ్వు ఆమ్లాలు ఐకోసపెంటెనోయిక్ ఆమ్లం, డోకోసాహెక్సనోయిక్ ఆమ్లం చాలా లాభాలున్నాయి. ఫిష్ ఆయిల్‌లో విటమిన్ ఎ లభిస్తుంది. ఇది కంటిని ఆరోగ్యంగా మార్చుతుంది.



## ఉదయాన్నే ఒకే ఒక్క గ్లాస్ తాగితే చాలు.. దెబ్బకు శరీరం మొత్తం క్లీన్..



ఉరుకులు పరుగుల జీవితంలో ఎన్నో సమస్యలు వెంటాడుతున్నాయి.. ఇలాంటి పరిస్థితుల్లో ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు మంచి జీవనశైలిని అవలంభించడం.. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం చాలా మంచిది. అలాంటి మంచి ఆహారాలలో బార్లీ ఒకటి.. పోషకమైన తృణధాన్యమైన బార్లీ గింజలను పురాతన కాలం నుంచి ఆరోగ్య ప్రయోజనాల కోసం ఉపయోగిస్తున్నారు. బార్లీ నీరు శరీరాన్ని డీటాక్స్‌ఫై చేయడమే కాకుండా అనేక వ్యాధులను నివారిస్తుంది. ఎన్నో పోషకాలు దాగున్న బార్లీని చాలా మంది నిపుణులు గరిబోళ్ల సంజీవని అంటారు.. ఆయుర్వేదంలో దీనిని అద్భుతమైన ఔషధంగా పేర్కొంటారు.. బార్లీ నీటిని ఉదయాన్నే రెగ్యులర్‌గా తాగడం వల్ల చాలా ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి.. ఇది హైడ్రేషన్, జీర్ణక్రియకు సహాయపడుతుంది.. కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. శరీరాన్ని నిర్విషీకరణ (డిటాక్స్‌ఫై) చేయడానికి సహాయపడుతుంది. జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది: ఫైబర్ %-% యాంటీఆక్సిడెంట్లు వంటి పోషకాలతో నిండి ఉన్న బార్లీ నీరు.. జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. జీర్ణ సమస్యలు, గ్యాస్, గుండెల్లో మంట, మలబద్ధకం లాంటి పొట్ట సమస్యలను తగ్గించడానికి సహాయపడుతుంది. మూత్రపిండాలు క్లీన్ అవుతాయి: బార్లీ నీటిని తాగడం వల్ల శరీరం నుండి అన్ని హానికరమైన పదార్థాలు తొలగిపోతాయి.. దీంతో శరీరం డిటాక్స్‌ఫై అవుతుంది. అంతేకాకుండా బార్లీ మూత్రపిండాలలో హానికరమైన పదార్థాలు పేరుకుపోకుండా నిరోధించడంతోపాటు.. రాళ్లు, ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. బరువు తగ్గుతుంది: బరువు తగ్గడానికి బార్లీ నీటిని క్రమం తప్పకుండా తాగవచ్చు. బార్లీ చెడు కొలెస్ట్రాల్, ట్రైగ్లిజరైడ్లను తగ్గించి బరువు తగ్గడానికి సహాయపడుతుంది. అంతేకాకుండా బార్లీనీరు డీహైడ్రేషన్ ప్రమాదం నుంచి కాపాడుతుంది. శరీరాన్ని చల్లగా ఉంచడంలో సహాయపడుతుంది. రక్తపోటును అదుపులో ఉంచి.. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది: అధిక రక్తపోటుతో బాధపడే వారు బార్లీ నీటిని తాగవచ్చు. బార్లీ నీరు అధిక రక్తపోటును అదుపులో ఉంచి.. గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

## ఈ అరుదైన పండు పవర్ తెలిస్తే..



సీమ చింతకాయ.. గ్రామీణ నేపథ్యం కలిగిన ప్రతి ఒక్కరికీ ఈ పండు గురించి తెలిసే ఉంటుంది. గతంలో గ్రామాల్లు, పల్లెల్లో ఈ సీమ చింతచెట్లు ఎక్కువగా కనిపించేవి.. కానీ, ప్రస్తుతం పట్టణీకరణ కారణంగా పల్లెలు కూడా కాంక్రీట్ జంగిల్‌లుగా మారిపోతున్నాయి. దీంతో ఇలాంటి చెట్లు నేటి తరానికి పరిచయం కూడా లేకుండా పోతున్నాయి. అయితే, సాధారణ చింతకాయతో పోలిస్తే.. సీమ చింతకాయ రుచిలో కాస్త వగరు, తీపి కలగలిసిన విలక్షణమైన రుచిని కలిగి ఉంటాయి. కానీ ఈ అరుదైన పండు కేవలం రుచిలోనే కాదు, ఆరోగ్య ప్రయోజనాల విషయంలోనూ అద్భుతమైన నిధి లాంటిది అంటున్నారు ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు. ఈ చిన్నసైజు సీమ చింతకాయతో అద్భుతమైన ప్రయోజనాలు ఉన్నాయని చెబుతున్నారు. సీమ చింతకాయలలో అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు దాగి ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. గులాబీ, ఎరుపు, తెలుపు రంగుల్లో ఉండే సీమ చింతకాయలు కాస్త తీయ్యగా, వగరుగా ఉంటాయి. కానీ, ఇందులోని పోషకాల విషయానికి వస్తే.. విటమిన్ ఎ, బి, సి, మెగ్నీషియం, ఐరన్, కాపర్, పాస్పరస్, ప్రోటీన్స్, యాంటీఆక్సిడెంట్స్ పుష్కలంగా నిండి వున్నాయి. సీమ చింతకాయలు రోగనిరోధక శక్తిని పెంచడంలో అద్భుతంగా పని చేస్తాయి. వీటిని తినడం వల్ల ఒత్తిడి, డిప్రెషన్, ఆందోళన వంటి సమస్యలు దూరం అవుతాయి. జ్ఞాపకశక్తి, మానసిక స్థితి, ఏకాగ్రతను పెంచుతాయి. సీమ చింతకాయలో ఉండే విటమిన్ సి రోగనిరోధక శక్తిని పెంచి కఫాన్ని తగ్గిస్తుంది. గొంతు, చిగుళ్లు, నోటిపూత నివారణకు ఉపయోగపడుతుంది. సీమ చింతకాయలు తరచూ తినడం వల్ల మధుమేహం వ్యాధిగ్రస్తులకు కూడా మంచిదని నిపుణులు చెబుతున్నారు. సీమ చింతకాయలు రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచుతాయి. అకలి తగ్గుముఖం పడుతుంది. ఇందులో ఉండే ఫైబర్ ఆకలిని నియంత్రిస్తుంది. తద్వారా ఈజీగా వెయిట్ లాస్ అవుతారు. పీచు పదార్థాలు అధికంగా ఉండి, కొవ్వు పదార్థాలు తక్కువగా ఉంటాయి. సీమ చింతకాయలోని గుణాలు గుండె ఆరోగ్యానికి మంచిది. ఇందులో ఉండే పొటాషియం, యాంటీ ఆక్సిడెంట్లు రక్తంలో కొలెస్ట్రాల్ స్థాయిలను నియంత్రణలో ఉంచుతాయి. తద్వారా గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. రక్తపోటును సమతుల్యంగా ఉంచడంలో సీమ చింతకాయ మరింత మేలు చేస్తుంది. క్షయవ్యాధి నివారణకు ఈ చెట్టు వేర్లు బాగా పనిచేస్తాయి.

## ఈ సీడ్‌ని తక్కువ అంచనా వేయకండి..!



మామిడి కాయను తిన్న తర్వాత చాలా మంది దాని టెంకను పారేస్తుంటారు. కానీ వైద్య నిపుణులు ఏం చెబుతున్నారో తెలుసా..? ఈ చిన్న టెంకలో ఎన్నో విలువైన పోషకాలు, ఔషధ గుణాలు దాగి ఉన్నాయి. ఇది మన ఆరోగ్యాన్ని చాలా బలపరుస్తుంది. ముఖ్యంగా డయాబెటిస్, జీర్ణక్రియ, ఎముకల బలానికి ఇది సహాయపడుతుంది. మామిడి టెంక పొడిని తినడం వల్ల రక్తంలో గ్లూకోజ్ స్థాయిని అదుపులో ఉంచవచ్చు. ఇది ముఖ్యంగా షుగర్ వ్యాధితో బాధపడేవారికి ఉపయోగపడుతుంది. శరీరం ఇన్సులిన్ కు బాగా స్పందించేలా చేసి గ్లూకోజ్‌ను సరిగ్గా ఉపయోగించుకునేలా చేస్తుంది. దీని వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు ఎక్కువగా పెరగకుండా ఉంటాయి.మామిడి టెంకలో ఉండే విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు శరీర రక్షణ వ్యవస్థను బలోపేతం చేస్తాయి. ఇవి వైరస్ లు, బాక్టీరియాల వల్ల వచ్చే ఇన్ఫెక్షన్ల నుండి రక్షణ కల్పిస్తాయి. ఈ పోషకాల వల్ల శరీరం త్వరగా రోగాలను ఎదుర్కొనే శక్తిని పొందుతుంది.ఈ టెంకలో ఉండే సహజ పదార్థాలు కాలేయానికి సహాయపడతాయి. మామిడి టెంకలోని యాక్టివ్ కాంపౌండ్లు కాలేయాన్ని శుభ్రం చేసి దాని పని తీరును మెరుగుపరుస్తాయి. దీని వల్ల కాలేయం బలంగా పని చేసి మలినాలను సులభంగా బయటకు పంపగలుగుతుంది.మామిడి టెంకలో కాల్షియం, ఫాస్ఫరస్, మెగ్నీషియం వంటి ముఖ్యమైన ఖనిజాలు ఉంటాయి. ఇవి ఎముకల ఆరోగ్యానికి చాలా అవసరం. ఈ ఖనిజాల వల్ల ఎముకలు బలంగా తయారవుతాయి. పెద్దలకే కాకుండా పిల్లల ఎదుగుదలకు కూడా ఈ టెంక పొడి చాలా ఉపయోగపడుతుంది. ఈ టెంకలో శరీర మంటను తగ్గించే గుణాలు ఉంటాయని పరిశోధనలు చెబుతున్నాయి. శరీరంలో ఏర్పడే అంతర్గత మంటలు, కీళ్ల నొప్పులు వంటి సమస్యలకు ఇది ఉపశమనం ఇస్తుంది. ముఖ్యంగా కీళ్ల నొప్పులు ఉన్నవారికి ఈ టెంక పొడి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

మామిడి టెంకను పొడి చేసి తినడం ద్వారా జీర్ణక్రియ వ్యవస్థ సక్రమంగా పని చేస్తుంది. ఈ పొడిలోని ఫైబర్ పదార్థాలు అజీర్ణం, కడుపులో వాయువు, గ్యాస్ వంటి సమస్యలను తగ్గించడంలో సహాయపడతాయి. రోజూ ఈ పొడిని కొద్దిగా తీసుకుంటే జీర్ణక్రియ బాగా జరుగుతుంది. మామిడి టెంక నుంచి తీసే నూనె చర్మానికి సహజమైన మాయిశ్చరైజర్ లా పని చేస్తుంది. ఇది పొడి చర్మాన్ని మృదువుగా చేస్తుంది. టెంక పొడిని తేనె లేదా పాలతో కలిపి ముఖానికి ఫేస్ ప్యాక్ లా వాడితే చర్మం మెరిసేలా తయారవుతుంది. మొదట మామిడి టెంకలను బాగా ఎండబెట్టాలి. ఆ తర్వాత మిక్సీలో వేసి సన్నని పొడి చేసుకోవాలి. ఈ పొడిని రోజూ టీలో కలిపి తాగవచ్చు.

## ఉదయాన్నే ఈ లక్షణాలు ఉన్నాయా.. రక్తంలో షుగర్ లెవెల్స్ పెరిగినట్లే!



మధుమేహం ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మందిని ప్రభావితం చేస్తున్న ఒక సాధారణ ఆరోగ్య సమస్య. దీనిని సకాలంలో గుర్తించి, నియంత్రించకపోతే తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగినప్పుడు శరీరం కొన్ని సంకేతాలను చూపుతుంది. ముఖ్యంగా ఉదయం పూట ఈ లక్షణాలు స్పష్టంగా కనిపించవచ్చు. వీటిని ముందుగానే గుర్తించడం ద్వారా ప్రమాదాన్ని నివారించవచ్చు. మధుమేహం ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మందిని ప్రభావితం చేస్తున్న సాధారణ ఆరోగ్య సమస్య. రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగినప్పుడు శరీరం కొన్ని సంకేతాలను చూపుతుంది, ముఖ్యంగా ఉదయం పూట. ఈ లక్షణాలను ముందుగానే గుర్తించడం ద్వారా ప్రమాదాన్ని నివారించవచ్చు. అధిక దాహం, అలసట, మసక దృష్టి వంటివి ప్రధాన లక్షణాలు.మీరు రాత్రిపూట చాలా నీరు తాగనప్పటికీ, ఉదయం లేవగానే విపరీతమైన దాహం వేయడం, లేదా రాత్రిపూట తరచుగా మూత్ర విసర్జనకు వెళ్లాల్సి రావడం అధిక రక్త చక్కెర స్థాయిలకు సంకేతం కావచ్చు.రాత్రి బాగా నిద్రపోయినప్పటికీ, ఉదయం నిద్రలేవగానే తీవ్రమైన అలసట, శక్తి లేనట్లు అనిపించడం కూడా రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగినట్లు సూచిస్తుంది. శరీర కణాలు గ్లూకోజ్‌ను సరిగా గ్రహించలేకపోవడం వల్ల ఇలా జరుగుతుంది.ఉదయం లేచినప్పుడు దృష్టి మసకబారినట్లు అనిపించడం, లేదా వస్తువులు స్పష్టంగా కనిపించకపోవడం అధిక రక్త చక్కెర స్థాయిలకు మరో సూచన. ఇది కంటి లెన్స్‌లోని ద్రవ స్థాయిలలో మార్పుల వల్ల సంభవిస్తుంది.చిన్నపాటి గాయాలు లేదా కోతలు సాధారణం కంటే ఎక్కువ సమయం తీసుకోవడం కూడా అధిక రక్త చక్కెర స్థాయిలను సూచిస్తుంది. అధిక చక్కెర స్థాయిలు రక్త ప్రసరణను ప్రభావితం చేస్తాయి, దీనివల్ల గాయాలు నెమ్మదిగా నయమవుతాయి. పునరావృతమయ్యే ఫంగల్ ఇన్ఫెక్షన్లు, మూత్రనాళ ఇన్ఫెక్షన్లు లేదా చర్మ ఇన్ఫెక్షన్లు వంటివి రోగనిరోధక శక్తి బలహీనపడటం వల్ల సంభవిస్తాయి, ఇది తరచుగా అధిక రక్త చక్కెర స్థాయిల కారణంగా ఉంటుంది. ప్రయత్నించకుండానే బరువు తగ్గడం కూడా మధుమేహం యొక్క లక్షణం కావచ్చు. శరీరం శక్తి కోసం కొవ్వును, కండరాలను ఉపయోగించుకోవడం వల్ల ఇది జరుగుతుంది. ఈ లక్షణాలు మీకు ఉదయం పూట తరచుగా కనిపిస్తే, నిర్లక్ష్యం చేయకుండా వైద్యుడిని సంప్రదించడం చాలా ముఖ్యం. ముందస్తు నిర్ధారణ మరియు చికిత్స మధుమేహాన్ని సమర్థవంతంగా నిర్వహించడానికి సహాయపడుతుంది.

## మొలకలతో ఎన్నో లాభాలు..!



మొలకలలో ఉండే పోషకాలు మన శరీరాన్ని ముఖ్యంగా గుండె ఆరోగ్యాన్ని బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయి. మొలకల్లో పొటాషియం అధికంగా ఉండటం వల్ల రక్తపోటును నియంత్రించడంలో సహాయపడుతుంది. అలాగే వీటిలో కొలెస్ట్రాల్ చాలా తక్కువగా ఉండటం వల్ల గుండె సంబంధిత సమస్యలు వచ్చే అవకాశాలు తగ్గుతాయి. కాబట్టి మొలకలు గుండె ఆరోగ్యానికి చాలా మంచివి. మొలకలు కేవలం గుండెకు మాత్రమే కాదు.. శరీరంలోని ఇతర భాగాలకు కూడా ఎంతో మేలు చేస్తాయి. వీటిలో విటమిన్ జ, విటమిన్ ఖ, ఫోలేట్, ఫైబర్, ఖనిజాలు, అనేక ఎంజైమ్ లు పుష్కలంగా ఉంటాయి. ఈ పోషకాలన్నీ కలిపి మొలకలను సూపర్ ఫుడ్ జాబితాలో చేర్చాయి. వీటిలోని ఫైబర్ శరీరంలో జీర్ణక్రియను మెరుగుపరుస్తూ ఆహారం సరిగ్గా జీర్ణం అయ్యేలా సహాయపడుతుంది. దీని వల్ల కడుపులో ఉబ్బరం, అజీర్ణం వంటి సమస్యలు సులభంగా తగ్గిపోతాయి. మొలకల్లో ఉండే యాంటీఆక్సిడెంట్లు శరీరంలో ఉన్న హానికరమైన ఫ్రీ రాడికల్స్ ను తొలగించడానికి సహాయపడతాయి. ఇవి శరీరం లోపల ఉన్న కణాలను ఆరోగ్యంగా కాపాడుతూ కొత్త కొల్లాజెన్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తాయి. కొల్లాజెన్ వల్ల చర్మం నిబ్బరంగా మెరుగైన రీతిలో ఉంటుంది. అందుకే మొలకలు చర్మ యవ్వనాన్ని కాపాడటానికి చాలా అవసరమైనవి. మొలకల్లో అధికంగా ఉండే విటమిన్ జ మన రోగనిరోధక శక్తిని బాగా పెంచుతుంది. దీని వల్ల శరీరం వ్యాధులు, ఇన్ఫెక్షన్లకు నిరోధకంగా మారుతుంది. సీజనల్ ఫ్లూ, కఫం, జలుబు వంటి సమస్యలు తగ్గిపోతాయి. ఒక విధంగా విటమిన్ జ శరీర రక్షణ వ్యవస్థను బలోపేతం చేస్తుంది. మొలకల్లో ఉండే ఫోలేట్, విటమిన్ ఖ మెదడు పని తీరును మెరుగుపరుస్తాయి. ఫోలేట్ మానసిక శక్తిని పెంచి జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది. అలాగే విటమిన్ ఖ రక్త కణాల ద్వారా రక్త ప్రసరణకు సహాయపడటం వల్ల మెదడులో ఆక్సిజన్ సరఫరా మెరుగుపడుతుంది. వీటి కారణంగా మన మెదడు చురుకుగా, జాగ్రత్తగా పని చేస్తుంది. మొలకల్లోని పోషకాల వల్ల శరీరం ఆరోగ్యవంతంగా ఉండటమే కాక మానసిక శాంతి, శక్తి, ఆరోగ్యకరమైన జీవనశైలి ఏర్పడటానికి కూడా సహకరిస్తుంది. మీ రోజువారీ ఆహారంలో మొలకలను చేర్చుకోవడం వల్ల మీరు శరీరానికి కావాల్సిన పలు ముఖ్యమైన పోషకాలను సులభంగా అందించుకోవచ్చు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక

# రోహిత్, కోహ్లీ బాటలోనే టీమిండియా యార్కర్ కింగ్..?

ఆధునిక క్రికెట్‌లో ఆటగాళ్లు తమ కెరీర్‌ను పొడిగించుకోవడానికి కొన్ని ఫార్మాట్లలో తక్కువ ఆడుతూ, లేదా ఒక ఫార్మాట్‌కు మాత్రమే పరిమితం అవుతూ ఉంటారు. ఈ స్టార్ పేసర్ కూడా భవిష్యత్తులో అలాంటి నిర్ణయమే తీసుకుంటాడా అనేది కాలమే నిర్ణయించాలి. ఏదేమైనా, అతని సామర్థ్యం, ప్రభావం భారత క్రికెట్‌కు ఎంతో కీలకం. భారత క్రికెట్‌లో ఇటీవల టెస్ట్ ఫార్మాట్ నుంచి రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీల రిటైర్మెంట్ వార్తలు సంచలనం సృష్టించాయి. ఈ పరిణామాల మధ్య, టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు కొత్త చర్చకు దారితీశాయి. ''ఈ ప్రయాణం ఎప్పటికీ కొనసాగదు'' అంటూ బుమ్రా చేసిన ప్రకటన, అతని రిటైర్మెంట్ గురించి ఊహాగానాలకు తెరలేపింది. ఇటీవలే ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన బుమ్రా, అంతర్జాతీయ క్రికెట్‌లో నిలకడగా అన్ని ఫార్మాట్లలో ఆడటం కష్టమని, భవిష్యత్తులో కొన్ని ఫార్మాట్లకు ప్రాధాన్యత ఇవ్వాల్సి వస్తుందని పరోక్షంగా సూచించాడు. ''ఒక వ్యక్తి అన్ని ఫార్మాట్లలో చాలా కాలం పాటు ఆడటం కష్టం. నేను చాలా కాలంగా చేస్తున్నాను. కానీ చివరికి, శరీరం ఎలా సహకరిస్తుందో అర్థం చేసుకోవాలి, ఏ టోర్నమెంట్స్ ముఖ్యమో తెలుసుకోవాలి. కాబట్టి, శరీరాన్ని ఎలా ఉపయోగించుకోవాలో కొంచెం ఎంపిక చేసుకుని, తెలివిగా ఉండాలి. ఒక



క్రికెటర్‌గా, నేను ఎప్పటికీ ఏదీ వదులుకోవాలనుకోను, ఎప్పుడూ ఆడుతూనే ఉండాలని కోరుకుంటాను'' అని బుమ్రా పేర్కొన్నాడు. ''ప్రస్తుతం, నేను బాగానే ఉన్నాను. కానీ నేను ఇలా ఉండాలి అనే లక్ష్యాలను పెట్టుకోను. నేను రోజు రోజుకు నా ప్రదర్శనను పరిశీలించుకుంటుంటాను. ఈ ప్రయాణం ఇప్పటివరకు బాగానే సాగుతోంది. కానీ, ఆ డ్రైవ్ పోయిందని లేదా ప్రయత్నం లేదని లేదా నా శరీరం సహకరించడం లేదని నేను గ్రహించిన రోజు, ఆ సమయంలోనే కచ్చితంగా నిర్ణయం తీసుకోవాలి'' అని బుమ్రా చెప్పిన మాటలు, అతని టెస్ట్ కెరీర్ భవిష్యత్తుపై సందేహాలను రేకెత్తించాయి. బుమ్రా వ్యాఖ్యలు వెనుక, అతని ఫిట్‌నెస్ సమస్యలు కూడా ఒక కారణం కావచ్చని తెలుస్తోంది. గత కొంతకాలంగా బుమ్రా తరచూ గాయాల బారిన పడుతున్నాడు. ఇంగ్లాండ్‌తో జరగనున్న టెస్ట్ సిరీస్‌కు ముందు, చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ కూడా బుమ్రా అన్ని మ్యాచ్‌లకు అందుబాటులో ఉండకపోవచ్చని, అతని ఫిట్‌నెస్ నిశితంగా పరిశీలిస్తున్నామని పరోక్షంగా చెప్పాడు. ఈ పరిణామాలన్నీ బుమ్రా సుదీర్ఘకాలం పాటు టెస్ట్ క్రికెట్ ఆడటం కష్టమేమోనని సంకేతాలిస్తున్నాయి.

రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వంటి దిగ్గజ ఆటగాళ్లు టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన తర్వాత, బుమ్రా వంటి కీలక ఆటగాడు కూడా భవిష్యత్తులో ఫార్మాట్ ఎంపికపై దృష్టి పెడితే, భారత టెస్ట్ క్రికెట్ జట్టుకు ఇది ఒక సవాల్‌గా మారే అవకాశం ఉంది.

# సెమీస్‌లో సాచి

భారత బ్యాడ్మింటన్ సింగిల్స్ స్టార్స్ వరుస టోర్నమెంట్లలో నిరాశపరుస్తుండగా.. డబుల్స్ స్టార్స్ సాత్విక్‌సాయిరాజ్ రాంకిరెడ్డి, చిరాగ్ శెట్టి (సాచి జోడీ) విరామం తీసుకున్నా అదిరే ప్రదర్శన చేస్తున్నారు. సింగపూర్ ఓపెన్ సూపర్ 750 టోర్నమెంట్‌లో వరుసగా మూడో విజయం సాధించిన సాత్విక్, చిరాగ్ జోడీ పురుషుల డబుల్స్ సెమీఫైనల్లోకి ప్రవేశించింది. వరల్డ్ నం.1, రెండో సీడ్ ఫెరు, నుర్ ఇజుద్దీన్‌లపై వరుస గేముల్లో సూపర్ విక్టరీ సాధించారు. శుక్రవారం సింగపూర్ ఇండోర్ స్టేడియంలో జరిగిన క్వార్టర్‌ఫైనల్లో 2117, 2115తో సాచి జోడీ మలేషియా స్టార్స్‌ను చిత్తు చేశారు. నేడు సెమీఫైనల్లో వరల్డ్ నం.3, మూడో సీడ్ అరోన్ చియా, ఊల్ వుక్ (మలేషియాలతో సాత్విక్, చిరాగ్ తలపడనున్నారు. విరామం తర్వాత బరిలోకి దిగినా.. సాత్విక్, చిరాగ్‌లు అదరగొట్టారు. వరల్డ్ నం.1 జోడీని 39 నిమిషాల్లోనే మట్టికరిపించారు. తొలి గేమ్ నువ్వా నేనా అన్నట్టు మొదలైనా.. విరామ సమయానికి సాత్విక్, చిరాగ్‌లు ముందంజ వేశారు. 77తో స్కోరు సమం కాగా.. 118తో మూడు పాయింట్ల ఆధిక్యం సాధించారు. విరామం తర్వాత మలేషియా షట్లర్లకు సాచి ఎటువంటి అవకాశం ఇవ్వలేదు. 1615తో పాయింట్ల అంతరం తగ్గించే ప్రయత్నం చేసినా.. సాచి జోడీ వెనక్కి తగ్గలేదు. వరుస పాయింట్లతో 2117తో తొలి గేమ్‌ను కైవసం చేసుకుంది. కీలక రెండో గేమ్‌లో సాత్విక్, చిరాగ్‌లు దుమ్మురేపారు. 66తో అటు ఇటుగా సాగిన మ్యాచ్‌ను ఏకపక్షం చేశారు. 117తో విరామ సమయానికి ఆధిక్యం సాధించిన సాత్విక్, చిరాగ్‌లు.. ద్వితీయార్థంలోనూ అదే దూకుడు కొనసాగించారు. 1811తో గెలుపు లాంఛనం చేసుకున్న సాచి.. ఆఖర్లో కాస్త తగ్గినా 2115తో రెండో గేమ్‌తో పాటు సెమీఫైనల్ బెర్త్ సొంతం చేసుకుంది. ఫిట్‌నెస్ సమస్యలతో వరుసగా టోర్నమెంట్లకు దూరమై ర్యాంకింగ్స్‌లో 27వ స్థానానికి పడిపోయిన సాత్విక్, చిరాగ్ జోడీ క్వార్టర్స్‌లో వరల్డ్ నం.1ను ఓడిరచి విలువైన ఆత్మవిశ్వాసం సాధించింది.





# ప్రిక్వార్టర్ ఫైనల్లో ఇగా, సబలెంక

ఫ్రెంచ్ ఓపెన్ గ్రాండ్‌స్లామ్ టోర్నమెంట్ మహిళల సింగిల్స్ విభాగంలో టాప్ సీడ్ అరినా సబలెంక (బెలారస్), ఐదో సీడ్ ఇగా స్వియాటెక్ (పోలండ్) ప్రిక్వార్టర్ ఫైనల్‌కు చేరుకున్నారు. 8వ సీడ్ కిన్వెన్ జెంగ్ (చైనా), 19వ సీడ్ సంసొనొవా (రష్యా), 17వ సీడ్ డారియా కసట్కినా (ఆస్ట్రేలియా) తదితరులు నాలుగో రౌండ్‌లో ప్రవేశించారు. పురుషుల సింగిల్స్ పదో సీడ్ హోల్గర్ రూనే (డెన్మార్క్), 8వ సీడ్ లొరెంజొ ముసెట్టి (ఇటలీ) మూడో రౌండ్‌లో విజయం సాధించి ముందంజ వేశారు. మరియానొ నవొన్ (అర్జెంటీనా)తో జరిగిన పోరులో ముసెట్టి 46, 64, 63, 62తో జయకేతనం ఎగుర వేశాడు. తొలి సెట్‌లో ఓడిన ముసెట్టి తర్వాత చెలరేగి ఆడాడు. వరుసగా మూడు సెట్లు గెలిచి మ్యాచ్‌ను దక్కించుకున్నాడు. రూనే మూడో రౌండ్‌లో చెమటోడ్చి విజయం సాధించాడు. ఫ్రాన్స్‌కు చెందిన క్వెన్‌టిన్‌తో జరిగిన ఐదు సెట్ల సమరంలో రూనే 46, 62, 57, 75, 62తో జయభేరి మోగించాడు. ఆరంభం నుంచే పోరు ఆసక్తికరంగా సాగింది. ఇద్దరు సర్వం ఒడ్డి పోరాడారు. దీంతో పోరు ఐదు సెట్ల వరకు వెళ్లింది. అయితే ఆఖరు వరకు నిలకడగా ఆడడంలో సఫలమైన రూనే మ్యాచ్‌ను గెలిచి ప్రిక్వార్టర్ ఫైనల్‌కు చేరుకున్నాడు. మహిళల సింగిల్స్‌లో టాప్ సీడ్ అరినా సబలెంక అలవోక విజయంతో నాలుగో రౌండ్‌లో ప్రవేశించింది. సెర్బియా క్రీడాకారిణి ఒల్గా డనిలొవిక్‌తో జరిగిన మూడో రౌండ్‌లో సబలెంక 62, 63తో విజయం సాధించింది. ప్రారంభం నుంచే దూకుడుగా ఆడిన సబలెంక ఏ దశలోనూ ప్రత్యర్థికి కోలుకునే అవకాశం ఇవ్వలేదు. వరుసగా రెండు సెట్లు గెలిచి ముందంజ వేసింది. మరో పోటీలో స్వియాటెక్ 62, 75తో క్రిస్టియన్ (రుమేనియా)ను ఓడిరచింది. తొలి సెట్‌లో సునాయాసంగా గెలిచిన స్వియాటెక్‌కు రెండో సెట్‌లో కాస్త ప్రతిఘటన ఎదురైంది. అయితే టైబ్రేకర్‌లో సెట్‌ను గెలిచిన స్వియాటెక్ నాలుగో రౌండ్‌కు దూసుకెళ్లింది. ఇతర పోటీల్లో జెంగ్ 63, 64తో విక్టోరియా మొబొకొ (కెనడా)పై, సంసొనొవా 62, 63తో డయానా(ఉక్రెయిన్)పై విజయం సాధించి ముందంజ వేశారు.

# మనోజ్ వాడకం రెండు రకాలుగా జరగాలి

నిన్న భైరవం పెద్ద ఎత్తున విడుదలయ్యింది. ఖలేజా రీ రిలీజ్ వల్ల ఓపెనింగ్స్ ప్రభావితం చెందినప్పటికీ మెల్లగా టాక్ ఊపందుకుని వీకెండ్ కంతా వసూళ్లు పెరుగుతాయనే నమ్మకంతో టీమ్ ఉంది. ఇది బెల్లంకొండ సాయిశ్రీనివాస్ కంబ్యాక్ అయినా అధిక శాతం ప్రేక్షకులకు దీని మీద ఆసక్తి కలగడానికి కారణం మంచు మనోజ్. తను ఫుల్ లెన్త్ రోల్ లో చివరిసారి కనిపించింది 2017లో. ఒక్కడు మిగిలాడు తర్వాత మాయమైపోయాడు. తర్వాత ఓ రెండు క్యామియోలు చేసినా జనాలకు రీచవ్వలేదు. మొత్తంగా తొమ్మిది సంవత్సరాల గ్యాప్ తర్వాత ఇప్పుడీ భైరవం ద్వారా రీ ఎంట్రీ ఇచ్చాడు.నెగటివ్ టచ్ ఉన్న గజపతి పాత్రలో ,మంచు మనోజ్ ఫ్యాన్స్ కి బాగా నచ్చేశాడు. అక్కడక్కడా కొన్ని సన్నివేశాల్లో గొంతును మరీ గంభీరంగా పెట్టి అరిచినట్టు అనిపించినా ఓవరాల్ గా చూసుకుంటే తన క్యారెక్టర్ వరకు బెస్ట్ ఇవ్వడానికి ప్రయత్నించాడు. ముఖ్యంగా నారా రోహిత్ తో తన కాంబినేషన్ సీన్లు బాగా వచ్చాయి. నెక్స్ట్ మిరాయ్ లో కూడా మనోజ్ విలన్ గానే చేస్తున్న సంగతి తెలిసిందే. ఇటీవలే వచ్చిన టీజర్ లో క్లారిటీ వచ్చేసింది. ఈ రెండు కనక బాగా క్లిక్ అయితే మనోజ్ రూపంలో టాలీవుడ్ కో కొత్త విలన్ దొరికినట్టే. అయితే హీరోగానూ తనతో సినిమాలు చేసేందుకు నిర్మాతలు ఉండటం గమనించాల్సిన విషయం. కుటుంబ వివాదంలో తరచు నలుగుతున్న మనోజ్ ఈ మధ్య మంచి జోష్ తో కనిపిస్తున్నాడు. భైరవం ప్రమోషన్ ఇంటర్వ్యూల్లో అందరితో సరదాగా మాట్లాడుతూ జోకులు పేలుస్తూ వాటిని నిలబెట్టాడు. ఒక పక్క నారా రోహిత్, సాయిశ్రీనివాస్ ఎంత మాట్లాడినా వాళ్ళను డామినేట్ చేసేలా తన కామెడీ టైమింగ్ తో బాగా నవ్వించాడు.





# కన్నప్ప హార్డ్ డిస్క్ ఘటన విష్ణు చెప్పిన ట్విస్టులు

ఇటీవలే కన్నప్ప హార్డ్ డిస్క్ మాయమయ్యిందంటూ వచ్చిన వార్త ఇటు ఇండస్ట్రీ వర్గాల్లో, అటు సోషల్ మీడియాలో సెన్సేషనల్ టాపిక్ అయ్యింది. అంత పెద్ద ప్యాన్ ఇండియా మూవీకి సంబంధించిన కంటెంట్ కొరియర్ లో పంపడం ఏమిటంటూ ఫ్యాన్స్ షాక్ తిన్నారు. అయితే దీనికి సంబంధించిన వివరణ అడిగేందుకు మంచు విష్ణు టాలీవుడ్ మీడియాకు అందుబాటులోకి రాలేదు. ఇవాళ చెన్నైలో జరిగిన ఈవెంట్ లో కొన్ని ముఖ్యమైన విషయాలు పంచుకున్నాడు. ఫ్యామిలీ సంగతులు వద్దంటూ అసలు హార్డ్ డిస్క్ చోరీ వెనుక ఏం జరిగింది, ఎవరెవరు ఉండొచ్చనే కోణం ఎక్స్ ప్లయిన్ చేశాడు. ఆ సారాంశం చూద్దాం. కన్నప్ప డిజిటల్ వెర్షన్ మూడు కాపీలను హాలీవుడ్ స్టూడియోలో, మరో రెండు హైదరాబాద్ లో భద్రపరిచారు. స్థానికంగా ఉన్న కాపీలు ఒకటి డిఐ టెక్నీషియన్, మరొకటి ఆఫీస్ కోసం పంపుతారు. సేఫ్టీ బ్యాకప్ చేసుకోవడం అందరూ చేసేదే. కన్నప్ప విఎఫ్ఎక్స్ మొత్తం ఎనిమిది కంపెనీలు చూస్తున్నాయి. విదేశాల్లో రెండు ఉండగా హైదరాబాద్, ముంబై, చెన్నై కలిపి మూడున్నాయి. డిస్క్ పోయిన వార్త విష్ణు ద్వారా బయటికి రాలేదు. పోలీస్ కంప్లయింట్ ఇచ్చాక అక్కడి నుంచి రిపోర్టర్ కు వేరే మార్గంలో సమాచారం అందింది. మాములుగా ముంబైలో పూర్తయిన వర్క్ ని ప్రసాద్ ల్యాబ్స్ లో డౌన్లోడ్ చేసుకుని చూసుకోవచ్చు. కానీ ఓసారి ఇబ్బంది ఎదురు కావడంతో ముంబై కంపెనీ ఆ సన్నివేశాలను ఒక డిస్క్ లో పొందుపరిచి కొరియర్ చేసింది. మాములుగా వీటికి రెండు అడ్రెస్ ఇస్తారు. ఒకటి ఆఫీస్, మరొకటి మోహన్ బాబు ఇల్లు. 15 సంవత్సరాలుగా ఇదే ఫాలో అవుతున్నారు.

# కీర్తి సురేష్ తెలివైన నిర్ణయం

మహానటితో ఎంతో గొప్ప పేరు తెచ్చుకున్నా హిట్ల కన్నా ఎక్కువ ఫ్లాపులతో ప్రయాణం చేస్తున్న కీర్తి సురేష్ కు పెళ్ళయాక కూడా ఆఫర్లు బాగానే వస్తున్నాయి. బాలీవుడ్ డెబ్యూ బేబీ జాన్ తీవ్రంగా నిరాశపరిచినా రాజ్ కుమార్ రావుతో సెక్టార్ 36లో ఛాన్స్ రావడం గురించి బాలీవుడ్ మీడియా ప్రత్యేకంగా ప్రస్తావిస్తోంది. విద్యా వ్యవస్థపై తీవ్ర విమర్శనాస్త్రంగా రూపొందబోయే ఈ సినిమాకు ఆదిత్య నింబాల్కర్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇందులో హీరోయిన్ పాత్ర ఎక్కువ పెర్ఫార్మన్స్ డిమాండ్ చేస్తుందట. అందుకే ఏరికోరి మరీ కీర్తి సురేష్ ని తీసుకున్నట్టు లేటెస్ట్ అప్డేట్. అయితే మన మ్యాటర్ దాని గురించి కాదు లెండి. ఇటీవలే సూర్య హీరోగా వెంకీ అట్లూరి దర్శకత్వంలో ప్యాన్ ఇండియా మూవీ మొదలైన సంగతి తెలిసిందే. సూర్యకు జోడిగా మమిత బైజుని తీసుకున్నారు. నిజానికి మొదటి ఛాయస్ గా కీర్తి సురేష్ ని అడిగారట. కానీ తను అప్పటికీ విజయ్ దేవరకొండ - రవికిరణ్ కోలా కాంబోతో దిల్ రాజు నిర్మాణంలో తెరకెక్కబోయే రౌడీ జనార్దనా కు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో ఏదో ఒకటి మాత్రమే ఎంచుకునే పరిస్థితి వచ్చిందట. కీర్తి సురేష్ ఆల్రెడీ సూర్యతో గ్యాంగ్ చేసింది. మహానటిలో విజయ్ దేవరకొండ క్యామియో చేశాడు కానీ ఇద్దరి మధ్య కాంబినేషన్ సీన్లు లేవు. ఈ కారణంగా రౌడీ జనార్దనా వైపు మొగ్గు చూపినట్టు అర్థమవుతోంది. అందరు స్టార్ హీరోలతో నటించాలన్న టార్గెట్ పెట్టుకున్న కీర్తి సురేష్ దానికి అనుగుణంగానే ప్లాన్ చేసుకుంటోంది. గతంలో చిరంజీవి చెల్లెలిగా భోళా శంకర్ ఆఫర్ ని సాయిపల్లవి తిరస్కరిస్తే దాన్ని కీర్తి సురేష్ అందిపుచ్చుకుంది. రజనీకాంత్ చెల్లెలిగా పెద్దన్నలో పోటీ పడి నటించింది. వీటి ఫలితాలు నిరాశపరిచినా తెలుగు తమిళ సీనియర్ స్టార్లతో నటించిన సంతృప్తి మిగిలింది.



Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in